# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | శుక్రవారం 7-1-2022 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :28 | సంచిక: 129 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## తెలంగాణలో 4 రెట్లు కేసులు పెరుగుతున్నాయి: డీహెచ్ శ్రీనివాసరావు

హైదరాబాద్, జనవరి 6: దేశంలో థర్డ్‌వేవ్ ప్రారంభమైందని కేంద్రం చెప్పిందని, వచ్చే నాలుగు వారాలు అత్యంత కీలకమని తెలంగాణ హెల్త్ డైరెక్టర్ డీహెచ్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన ఇక్కడ మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో 4 రెట్లు కేసులు పెరుగుతున్నాయన్నారు. థర్డ్‌వేవ్‌ను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. తెలంగాణలో పాజిటివిటీ రేటు పెరిగిందని, అయితే 90 శాతం కేసుల్లో లక్షణాలు లేవన్నారు. ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, సొంత వైద్యం చేసుకోవద్దను సూచించారు. కరోనా లక్షణాలున్నవారు వైద్యులను సంప్రదించాలన్నారు. ఈ నేపథ్యంలో డైరెక్టర్ ఆఫ్ హెల్త్ పరిధిలోని సిబ్బందికి సెలవులు రద్దు చేస్తున్నట్లు డీహెచ్ శ్రీనివాసరావు వెల్లడించారు.

## సులభతర వాణిజ్య ర్యాంకుల్లో తెలంగాణను నంబర్ 1గా నిలుపుదాం : పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్..

హైదరాబాద్, జనవరి 6:ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ర్యాంకుల్లో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్ర స్థానంలో నిలిపేందుకు కృషి చేద్దామని పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విధానాలు, అధికారులు చొరవతో రాష్ట్రానికి అనేక పెట్టుబడులు విజయవంతంగా వస్తున్నాయని, తద్వారా రాష్ట్రంలో అద్భుతమైన ఉపాధి అవకాశాలు కలుగుతున్నాయని మంత్రి కేటీఆర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ర్యాంకుల కోసం పనిచేయడం కేవలం పరిశ్రమల శాఖ కోసం పని చేయడం మాత్రమే కాదని, తమ తమ శాఖలలోని అన్ని విభాగాలను బలోపేతం చేసుకునే ఒక అద్భుతమైన అవకాశమని అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్రం కోసం, తెలంగాణ ప్రజల కోసం పని చేస్తున్నామనే స్ఫూర్తితో పని చేస్తే ర్యాంకుల్లో మరోసారి అగ్రస్థానం దక్కడం ఖాయమని, ఈ దిశగా పని చేద్దామని మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు.

డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో మంత్రి కేటీఆర్ అధ్యక్షతన బుధవారంనాడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్‌తోపాటు వివిధ విభాగాలకు చెందిన శాఖాధిపతులతో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ర్యాంకుల ప్రక్రియపై ఉన్నతస్థాయి పమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ? సీఎం కేసీఆర్ మార్గదర్శనం, ప్రభుత్వ శాఖాధిపతుల కృషితో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ర్యాంకుల్లో అగ్రస్థానంలో నిలిచామని, అదే స్ఫూర్తితో ఈసారి అగ్రస్థానంలో నిలిచేలా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఇందుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన వివిధ అంశాల్లో 100శాతం సంస్కరణలు, చర్యలు పూర్తయ్యాయని ఈ సందర్భంగా పరిశ్రమల శాఖ అధికారులు మంత్రి కేటీఆర్‌కు వివరించారు. ఈ ఏడాది ర్యాంకులను నిర్దేశించే యూజర్ ఫీడ్ బ్యాక్ అత్యంత కీలకమైన అంశమని, ఈ విషయంలో వివిధ శాఖలకు సంబంధించిన సేవలు పొందుతున్న పారిశ్రామిక వర్గాల నుంచి కేంద్ర ప్రభుత్వం సమాచారం సేకరిస్తుందని పరిశ్రమల శాఖ అధికారులు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విధానాలు, అధికారులు చొరవతో రాష్ట్రానికి అనేక పెట్టుబడులు విజయవంతంగా వస్తున్నాయని, తద్వారా రాష్ట్రంలో అద్భుతమైన ఉపాధి అవకాశాలు కలుగుతున్నాయని మంత్రి కేటీఆర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ విషయంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ర్యాంకుల్లో తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో దక్కించుకునేందుకు ఎంతో దోహదకారిగా నిలిచిందని, ఈసారి సైతం అగ్రస్థానం సాధించుకునేందుకు మనమంతా సమిష్టిగా ప్రయత్నిద్దామని మంత్రి కేటీఆర్ అన్నారు. ఈ ప్రక్రియకు సంబంధించి ఆయా శాఖల వారీగా మంత్రి కేటీఆర్ సమీక్ష నిర్వహించి సలహాలు, సూచనలు చేశారు. ఈ విస్తృత స్థాయి సమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారుల, విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ వినియోగదారుల జాబితాని సేకరిస్తున్నాం - సీపీ సీవీ ఆనంద్

హైదరాబాద్, జనవరి 6:డ్రగ్స్ వినియోగిస్తున్న వారి జాబితాని సేకరిస్తున్నామని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ మీడియాకి వెల్లడించారు. ఏజెంట్లని నియమించుకుని పలువురు పలు రాష్ట్రాలకు డ్రగ్స్ ని సరఫరా చేస్తున్నారని చెప్పారు. డికోయ్ ఆపరేషన్ చేసి సరఫరాదారులను హైదరాబాద్ కి రప్పించామన్నారు. ముంబైకి చెందిన ఇద్దరు వ్యక్తులు పంజాగుట్టలోని ఓ హోటల్ లో బస చేయగా దాడి చేసి పట్టుకున్నామని వివరించారు. కాగా వారి వద్ద నుంచి 99 గ్రాముల కొకైన్, 45 గ్రాముల ఎండీఎంఏ, 17 ఎల్ఎస్డీఈ, 27 ఎక్స్ టసీ టాబ్లెట్లు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. నైజీరియాకు చెందిన ప్రధాన నిందితుడు టోనీ డ్రగ్స్ వ్యవహారాన్ని నడిపిస్తున్నట్లు చెప్పారు.

కాగా చాదర్ ఘాట్ కు చెందిన కైసర్ ముంబయి ముఠాతో చేతులు కలిపి హైదరాబాద్ లో డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు చెప్పారు. తిరుమలగిరి పోలీసులు కూడా ఇద్దరు సభ్యులు ముఠాను అరెస్టు చేసి వారి వద్ద నుంచి మత్తుపదార్థాల టాబ్లెట్ లని స్వాధీనం చేసుకున్నారని అన్నారు. డ్రగ్స్ బాధితుల విషయంలో ఇన్ని రోజులు మానవీయ కోణంలో ఆలోచించామని వెల్లడించారు. అవసరమైతే వాళ్లను చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని సీపీ తెలిపారు. డ్రగ్స్ డిమాండ్ ను తగ్గిస్తే సరఫరాకి అడ్డుకట్ట వేయొచ్చని చెప్పారు.

## మోడల్ రైతు బజార్‌కు నిధులు కేటాయించిన మంత్రి కేటీఆర్



మెదక్, జనవరి 6:భారతి నగర్ డివిజన్ పరిధిలోని బొంబాయి కాలనీలో నిర్మాణ దశలో ఉన్న మోడల్ రైతు బజార్ కు అదన పు నిధులు కావాలని కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి మంత్రి కేటీఆర్ ను కోరారు. గురువారం కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి మంత్రి కేటీఆర్ ను కలిసి డివిజన్ లో చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. అనంతరం బొంబాయ్ కాలనీలో నిర్మాణ దశలో ఉన్న మోడల్ రైతు బజార్ లో పలు పనులు చేయాల్సి ఉందని, అందుకు మరిన్ని నిధులు కావాలని కోరగా రెండున్నర కోట్ల రూపాయలను మంత్రి కేటీఆర్ మంజూరు చేశారు. వీటితో పాటు మరో కోటిన్నర రూపాయలు సీసీ రోడ్ల గురించి మంజూరు చేసినట్టు కార్పొరేటర్ తెలిపారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి చర్యలు తీసుకుంటాం: అర్వింద్ కుమార్

హైదరాబాద్, జనవరి 6:రాష్ట్ర ఐటి, మున్సిపల్ శాఖ మంత్రి కె. తారకరామారావు ఆదేశాల మేరకు సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్, తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ, శాసనసభ్యులు క్రాంతి కిరణ్ లతో గురువారం సమాచార భవన్ లో భేటీ అయ్యారు.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు అనుకూల ప్రభుత్వమని, జర్నలిస్టుల సంక్షేమ నిధితో కరోనా వచ్చిన జర్నలిస్టులకు అండగా నిలబడిన ప్రభుత్వమని జర్నలిస్టులకు ఏ సమస్యలున్నా పరిష్కరిస్తామని ఈ భేటీలో కమిషనర్ అర్వింద్ కుమార్ తెలిపారు.

ఈ సందర్భంగా జర్నలిస్టులు, చిన్న పత్రికల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలను కమిషనర్ దృష్టికి వారు తీసుకువచ్చారు. కోవిడ్ మహమ్మారి వలన కొంత మంది జర్నలిస్టులను పోగొట్టుకున్నామని, అంతే కాకుండా ఆర్థికంగా పలు పత్రికలు ఇబ్బందులకు గురవుతున్నాయని వారు తెలిపారు. ఛైర్మన్ అల్లం నారాయణతో పాటు అంధోల్ శాసన సభ్యులు క్రాంతి కిరణ్ కమిషనర్ కు ఈ విషయాలు వివరించారు. కమిషనర్ అర్వింద్ కుమార్ ఆయా అంశాలపై సానుకూలంగా స్పందించారు. చిన్న పత్రికలకు అడ్వర్టైజ్మెంట్లను విడుదల చేస్తామని చెప్పారు. అలాగే ముఖ్యంగా జర్నలిస్టుల హెల్త్ కార్డుల విషయంలో ఎదుర్కొంటున్న సమస్యను ప్రస్తావించి కార్డులు చెల్లుబాటు అయ్యే విధంగా సంబంధిత అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం ఎన్నోకార్యక్రమాలు చేపడుతున్నదని, అందులోభాగంగా జర్నలిస్టులకు హెల్త్ కార్డులను జారీ చేసిందన్నారు. ఈ హెల్త్ కార్డుతో జర్నలిస్టులు క్యాష్ లెస్ ట్రీట్మెంట్ పొందే అవకాశముందన్నారు.జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల విషయమై మాట్లాడుతూ, అక్రిడిటేషన్ కార్డ్స్ జారీ ప్రక్రియను త్వరలో ప్రారంభిస్తామని, కార్డుల పొడగింపు గడవు ముగిసేలోపు ఫిబ్రవరిలోనే అందుకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభించి అర్హులైన అందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇస్తామని తెలిపారు.ఈ సమావేశంలో సమాచార శాఖ అడిషనల్ డైరెక్టర్లు నాగయ్య కాంబ్లే, కిశోర్ బాబు, జాయింట్ డైరెక్టర్ డి.ఎస్. జగన్ తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టానికి మరింత పదును: మంత్రి కొప్పుల

హైదరాబాద్, జనవరి 6: ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక,పౌర హక్కుల పరిరక్షణ చట్టాలను మరింత పకడ్బంధీగా అమలు చేయాలని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అధికారులను ఆదేశించారు.బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలు,చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ ,ఎస్టీ అత్యాచార నిరోధక,పౌర హక్కుల పరిరక్షణ చట్టాల అమలునకు సంబంధించిన ఉన్నత స్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం సంక్షేమభవన్ లో గురువారం జరిగింది.సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ బండా శ్రీనివాస్, ఐఎఎస్ అధికారులు విజయ్ కుమార్,యోగితారాణ,క్రిస్టియానా చోంగ్తూ,డిఐజి శ్రీనివాస్ రావు,ఎస్సీ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ కరుణాకర్,దివ్యాంగుల ఆర్థిక సహకార సంస్థ కమిషనర్ శైలజ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అట్రాసిటీ చట్టాలు దేశంలో మరెక్కడా లేనివిధంగా మన తెలంగాణ రాష్ట్రంలో పకడ్బందీగా అమలవుతున్నాయని, వీటిని మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకుపోవాలని కోరారు. ఈ చట్టాలను అమలు చేస్తున్న తీరు, బాధితులకు పరిహారంగా సుమారు 100 కోట్ల రూపాయలు అందించడం పట్ల కేంద్ర సామాజిక న్యాయ శాఖ మంత్రి రాందాస్ అథవాలే ప్రశంసించడాన్ని గుర్తు చేశారు.బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలు, చర్యలు తీసుకోవాలని,వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించాలన్నారు.

బాధితుల నుంచి ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేయాలని చెప్పారు. డిఎస్పీలు త్వరితగతిన విచారణ పూర్తి చేసి, ఛార్జీషీటు వేసేట్టు చూడాలని అధికారులకు సూచించారు. చట్టాలపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు జిల్లాలలోని పోలీసు స్టేషన్లు, ప్రభుత్వ కార్యాలయాలు,న్యాయస్థానాల వద్ద బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి నెల 30వ తేదీన జిల్లాలలో నిర్వహించే పౌర హక్కుల పరిరక్షణ దినోత్సవానికి కలెక్టర్, ఎమ్మెల్యేలు,ఎస్పీ తదితర అధికారులు తప్పకుండా హాజరయ్యే విధంగా తగు ఆదేశాలివ్వాలన్నారు. పోలీసు శాఖలో కొత్తగా చేరే అధికారులకు ఈ చట్టాల గురించి శిక్షణ ఇవ్వాలని చెప్పారు.

## సివిల్స్ అభ్యర్థులకు అలర్ట్.. మెయిన్స్ ఎగ్జామ్ పై UPSC కీలక ప్రకటన విడుదల..

హైదరాబాద్, జనవరి 6:సివిల్ సర్వీసెస్ మెయిన్స్ ఎగ్జామ్స్ పై యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (జఖూఅ) తాజాగా ఓ ప్రకటన చేసింది. మెయిన్స్ ఎగ్జామ్స్ వాయిదా అంటూ వస్తున్న వార్తలపై క్లారిటీ ఇచ్చింది. దేశంలో కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఈ ఎగ్జామ్స్ వాయిదా పడుతాయని కొన్ని రోజులుగా వార్తలు వినిపిస్తున్నాయి. దీంతో పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల్లో ఆందోలన నెలకొంది.

అయితే ఆ వార్తలన్నా ఫేక్ అంటూ యూపీఎస్సీ అభ్యర్థులకు క్లారిటీ ఇచ్చింది. ముందుగా విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం జనవరి 7 నుంచి యథావిధిగా సివిల్ సర్వీసెస్ మెయిన్స్ ఎగ్జామ్స్ ను నిర్వహిస్తామని యూపీఎస్సీ స్పష్టం చేసింది. ఈ నెల 7, 8, 9, 15, 16 తేదీల్లో సివిల్స్ ఎగ్జామ్ జరగనుండగా.. ఎగ్జామ్స్ నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లు చేసుకోవాలని ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలకు సూచించింది.

## నరసింహావతారంలో భద్రాద్రి రామయ్య

భద్రాచలం, జనవరి 6:: భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాల్లో భాగంగా గురువారం భద్రాద్రి రామయ్య నృసింహావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా స్వామివారిని నృసింహావతారంలో అలంకరించి ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించి అనంతరం నిత్యకల్యాణమండపానికి తీసుకొచ్చారు. అక్కడ స్వామివారికి వేదపండితులు వేద విన్నపాలు సమర్పించగా అనంతరం నాళాయుర దివ్య ప్రబంధం, వేద పారాయణం పఠించారు.అనంతరం స్వామి వారికి నివేదన చేశారు.

## ఓపెన్ రాక్ మ్యూజియం ప్రారంభించిన కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్

హైదరాబాద్, జనవరి 6: నగరంలోని సిఎస్ఐఆర్-నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇన్స్ టిట్యూట్ (ఎన్ జిఆర్ఐ)లో వినూత్నంగా ఏర్పాటైన "రాక్ మ్యూజియం"ను కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ (స్వతంత్ర), భూ శాస్త్ర సహాయ (స్వతంత్ర), ప్రజా ఫిర్యాదులు, పెన్షన్లు, అణుశక్తి,అంతరిక్ష శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఈ రోజు ప్రారంభించారు. హైదరాబాద్ లో రెండు రోజుల పాటు మంత్రి పర్యటించనున్నారు.తెలియని అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించి, వారిని విద్యావంతులను చేయాలన్న ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనలో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి సేకరించిన 35 రకాల రాళ్లను ప్రదర్శనకు ఉంచారు. వీటిలో 530 లక్షల నుంచి 33 లక్షల సంవత్సరాల కాలం నాటి కొన్ని రాళు కూడా ఉన్నాయి. భూమి అడుగు భాగాన 175 కిలోమీటర్ల లోతులో బయటపడిన రాళ్లు కూడా వీటిలో ఉన్నాయి.



ఈ సందర్భంగా శాస్త్రవేత్తలను ఉద్దేశించి డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రసంగిస్తూ జ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థలో " బిగ్ ఎర్త్ డేటా" అత్యంత కీలకం పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ అంశాన్ని గుర్తించిన భారతదేశం ఈ రంగంలో కీలక పాత్ర పోషించేందుకు సిద్ధమవుతోందని మంత్రి చెప్పారు. భూ శాస్త్ర రంగ అభివృద్ధికి గల అవకాశాలను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. సాధికార భారతదేశ నిర్మాణ సాధనకు భూగర్భ శాస్త్రం అంశాలు ఎంతగానో సహకరిస్తున్నాయని పేర్కొన్న మంత్రి ఈ రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు. వినూత్న విధానాలతో శాస్త్రీయ విధానాలను అమలు చేయడం ద్వారా సామాన్య ప్రజలకు సౌలభ్య జీవన సౌకర్యం అందించవచ్చునని జితేంద్ర సింగ్ అన్నారు. ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకుని శాస్త్రం సహకారంతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి మార్గాలు అన్వేషించాలని శాస్త్రవేత్తలకు మంత్రి సూచించారు. శాస్త్రీయ అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్న కేంద్ర ప్రభుత్వం శాస్త్ర సాంకేతిక ఆధారిత వినూత్న ఆలోచనలు, ప్రాజెక్టుల అమలుకు పూర్తి సహకారం అందిస్తుందని అన్నారు.

దేశం 75 సంవత్సరాల స్వాతంత్ర్య ఉత్సవాలు 'అజాది కా అమృత్ మహోత్సవ్' జరుపుకుంటున్న సమయంలో సిఎస్ఐఆర్ 80 సంవత్సరాల సేవను పూర్తి చేసుకుని ప్రగతిపథంలో పయనిస్తున్నదని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. ఈ సమయంలో శాస్త్ర రంగంతో సంబంధం కలిగి ఉన్న అన్ని మంత్రిత్వ శాఖలు శాస్త్ర సాంకేతిక అన్వేషణలకు ప్రాధాన్యత ఇచ్చి స్వయం సమృద్ధ భారతదేశ నిర్మాణానికి సహకరించాలని ఆయన కోరారు. బలమైన శాస్త్ర సాంకేతిక పునాదితో రక్షణ రంగం నుంచి ఆర్థిక రంగం వరకు ప్రపంచంలో భారత్ అగ్రగామిగా ఉంటుందని అన్నారు. 100 సంవత్సర స్వాతంత్రం పూర్తి చేసుకునేందుకు 25 సంవత్సరాల సమయం ఉందని, ఈ సమయంలో కలలు సాకారం కావాలని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.

## అంతర్ రాష్ట్ర ప్రసార వ్యవస్థ - గ్రీన్ ఎనర్జీ కారిడార్ రెండో దశకు ఆమోదం తెలిపిన మంత్రిమండలి

న్యూఢిల్లీ, జనవరి 6:ఇంట్రా-స్టేట్ ట్రాన్స్ మిశన్ సిస్టమ్ (ఐఎన్ ఎస్ టిఎస్ ) తాలూకు గ్రీన్ ఎనర్జీ కారిడార్ (జిఇసి) రెండో దశ పథకాన్ని అమలు చేయడాని కి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షత న ఈ రోజు న సమావేశమైన ఆర్థిక వ్యవహారాల మంత్రివర్గ సంఘం (సిసిఇఎ) ఆమోదం తెలిపింది. దీనిలో భాగం గా ఇంచుమించు 10,750 సర్క్యూట్ కిలోమీటర్ ల మేరకు ప్రసార మార్గాలు మరియు సబ్ స్టేశన్ లకు దాదాపు గా 27,500 మెగా వోల్ట్-ఏంపియర్ (ఎమ్ విఎ)ల ప్రసారం సామర్థ్యాన్ని అదనం గా జత చేయడం జరుగుతుంది. ఈ పథకం ద్వారా ఏడు రాష్ట్రాలు.. గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, కర్నాటక, కేరళ, రాజస్థాన్, తమిళ నాడు, ఇంకా ఉత్తర్ ప్రదేశ్.. లలో గ్రిడ్ ఏకీకరణ కు తోడు సుమారు 20 గీగావాట్ నవీకరణ యోగ్య శక్తి (ఆర్ఇ) యొక్కక్లియరెన్సు కు కూడా మార్గం సుగమం కానుంది.

ఈ పథకాన్ని మొత్తం 12,031.33 కోట్ల రూపాయల అంచనా ఖర్చు తో ప్రారంభించాలనే లక్ష్యాన్ని పెట్టుకోవడమైంది. దీనిలో 3970.34 కోట్ల రూపాయల మేరకు కేంద్రీయ ఆర్థిక సహాయం (సిఎఫ్ఎ) ఉంటుంది. ఇది ప్రాజెక్టు వ్యయం లో 33 శాతాని కి సమానం. ప్రసార వ్యవస్థ లను 2021-22 ఆర్థిక సంవత్సరం మొదలుకొని 2025-26 ఆర్థిక సంవత్సరం వరకు అంటే అయిదు సంవత్సరాల కాలం లోపల నిర్మించడం జరుగుతుంది. కేంద్రీయ ఆర్థిక సహాయం (సిఎఫ్ఎ) అనేది అంతర్ రాష్ట్ర ప్రసార ఖర్చుల ను ఆఫ్ సెట్ చేయడం లో తోడ్పడనుంది. ఈ విధం గా విద్యుత్తు ధరల ను తక్కువ గా ఉంచడాని కి వీలవుతుంది. ఈ ప్రకారం గా, ప్రభుత్వం యొక్క మద్దతు తో విద్యుత్తు అంతిమ వినియోగదారుల కు, అదే దేశంలోని పౌరులకు మేలు కలుగుతుందన్న మాట.

ఈ పథకం 2030వ సంవత్సరాని కల్లా 450 గీగావాట్ స్థాపిత నవీకరణ యోగ్య శక్తి సామర్థ్యం అనే లక్ష్యాన్ని సాధించడం లో సహాయకారి కానుంది.

ఈ పథకం దేశాని కి దీర్ఘకాలిక శక్తి రంగ భద్రత ను సమకూర్చడానికి కూడా తోడ్పాటు ను అందించడం తో పాటు కర్బన పాదముద్ర ను తగ్గించడం ద్వారా పర్యావరణ సంబంధి స్థిర వృద్ధి ని కూడా ప్రోత్సహించనుంది.

### చరిత్రలో నేటినిజం

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం



కం॥ యశస్వి బాలుకు సుతుని
కెప్పెట్టిన నందు తానెడి శోభిన తనదౌ
సుస్వరపు గొంతుక గల
యశస్వి చరణును గానయజ్ఞ కుడనెదన్!!

(జనవరి 7 ఎస్.పీ. చరణ్ పుట్టిన రోజు...)

-రాధశ్రీ

సెల్: 9494481210



నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం




# యుద్ధ అనాధలకు రక్షణ గొడుగు పడదాం?!

**(06 జనవరి "ప్రపంచ యుద్ధ అనాధల దినం" సందర్భంగా)**

యుద్ధాలు ఏ స్థాయిలో జరిగిన అది మిగిల్చే విషాదాలు దీర్ఘకాలం పాటు మానవాళిని వెంటాడుతూనే ఉంటాయి. యుద్ధం చేసిన ఇరు పక్షాలు ఆర్థిక నష్టాలతో పాటు జవాన్లు/సామాన్య జనాల మరణాలు, దీర్ఘకాల జబ్బులు, తీవ్ర గాయాలను తలుచుకొని భావోద్వేగ దెబ్బలతో దుఃఖించాల్సిందే. యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన వీరుల కుటుంబాలు అనాధాశ్రమాలుగా మారిపోతున్నాయి. అమరవీరుల కుటుంబాలు పెద్ద దిక్కును కోల్పోయి ఒడువని కన్నీటి సాగరంలో జీవచ్ఛవాల్లా బతుకులు ఈడుస్తుంటారు. కరోనా లాంటి మహావిపత్తుల సమయంలో యుద్ధ అనాధల బతుకులు పుండుపై కారం చల్లినట్లు అవుతున్నదాయి. యుద్ధాలు, జాతి వివక్ష పోరాటాలు, అంతర్గత సంఘర్షనల్లో ప్రాణాలు కోల్పోయిన వ్యక్తుల కుటుంబాల పిల్లలు అనాధలుగా మిగిలి పోతున్నారు. ఇలాంటి యుద్ధం మిగిల్చిన అనాధలకు చేయూతను ఇవ్వడానికి వేదికగా ప్రతి ఏట 06 జనవరి రోజున 'ప్రపంచ యుద్ధ అనాధల దినం (వరల్డ్ డే ఫర్ వార్ ఆర్ఫన్స్)' నిర్వహిస్తున్నారు. యూనిసెఫ్ వివరణ ప్రకారం 18 ఏండ్ల లోపు వయస్సు కలిగిన పిల్లలు తల్లితండ్రులను లేదా ఎవరో ఒక్కరిని కోల్పోయినపుడు అనాధలుగా పరిగణించబడతారు.

ఫ్రెంచ్ సంస్థ ఆలోచనలతో ప్రారంభమైన ప్రపంచ యుద్ధ అనాధల దినం వేదికగా అనాధ కుటుంబాలకు మేమున్నామనే ధైర్యాన్ని నూరి పోయడం, ఆర్థిక చేయూతను అందించడం, ఉద్యోగ ఉపాధుల్లో ప్రాధాన్యత ఇవ్వడం లాంటి సేవలను అందించాలి. రెండు ప్రపంచం మిగిల్చిన విషాదాలు అనంతమైనవి. చరిత్రి చవి చూసిన రెండు ప్రపంచ యుద్ధాల్లో మిలియన్ల పిల్లలు అనాధలు అయ్యారు. ప్రతి ఏట యుద్ధ అనాధల సంఖ్య క్రమంగా తగ్గుతూ నేడు ఏడాదికి 0.7 శాతానికి చేరింది. ప్రపంచవ్యాప్తంగా 1990లో 146 మిలియన్ల అనాధలు ఉండగా, 2000లో 155 మిలియన్లు, 2015లో 140 మిలియన్ల యుద్ధ అనాధలు (ఆసియాలో 61 మిలియన్లు, ఆఫ్రికాలో 52 మిలియన్లు, లాటిన్ అమెరికాలో 10 మిలియన్లు, యూరెప్‌లో 7.3 మిలియన్ల అనాధలు) ఉన్నారని తేలింది. యుద్ధ అనాధలను సమాజం చిన్న చూపు చూడడం, శ్రమ దోపిడీ చేయడం, సామాజిక భావోద్వేగ వివక్షలకు గురిచేయడం, మానసికంగా కృంగి పోయేలా ప్రవర్తించడం, లైంగిక హింసలకు గురి చేయడం, బడులకు దూరంగా వెట్టి చాకిరీలో ముంచడం లాంటి అమానవీయ చర్యల్లో చిక్కుకొని దుర్భర బతుకులు అనుభవిస్తున్నారు. 'వార్ జోన్ల'లోని అసంఖ్యాక యుద్ధ అనాధల కష్టాలు మరింత వర్ణణాతీతంగా ఉంటాయి.

యుద్ధ అనాథల్ని అక్కున చేర్చుకోవడం, ఉచిత విద్య వైద్య సదుపాయాలు కల్పించడం, అర్హత కలిగిన అనాధలకు ఉద్యోగాల్లో ప్రాధాన్యత ఇవ్వడం, మానవీయ కోణంతో వారి కుటుంబాలకు రక్షణ కల్పించడం ప్రభుత్వ, ప్రభుత్వేతర, పౌర సమాజ కనీస బాధ్యతగా భావించాలి. అనాధల వ్యధలున్న సమాజం నరక సమానమని భావిస్తూ అనాధలకు అమ్మనాన్నలుగా, ఆర్థిక వనరులుగా పౌరసమాజం గొడుగు పట్టాలడానికి వెనకడుగు వేయరాదు. కుటుంబ పెద్దను జాతి హితం కోసం కోల్పోయిన కుటుంబాల అనాధలే అసలైన దేశభక్తులుగా పూజించబడాలి. అనాథల్ని అలక్ష్యం చేసిన సమాజంలో అశాంతి నెలకొనవచ్చని మరువరాదు. అనాధ బాలల బంగారు భవిష్యత్తును ఆదిలోనే తుంచరాదు. పిల్లలు దేవుళ్లతో సమానమని నమ్మిన సమాజంలో అనాధల వెతలకు తావుండ కూడదు. అనాధల ఆక్రందనలు జాతికి శాపాలు, అమానవీయతకు సాక్ష్యాలని గుర్తుంచుకోవాలి. దేశాభివృద్ధిలో యుద్ధ అనాథల్ని భాగస్వాములు చేస్తూ, మానవీయతను వికసింప చేద్దాం.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# ఇంట్లో కూడా మాస్క్ తప్పని సరి - సీడీసీ

హైదరాబాద్, జనవరి 6:కరోనా మహమ్మారి కల్లోలం సృష్టిస్తున్న వేళ ప్రతి ఒక్కరూ మాస్క్ లను తప్పనిసరిగా ధరించాలని వైద్యులు, రాష్ట్ర ప్రభుత్వాలు సూచిస్తున్నాయి. కాగా మాస్క్ లంటే ఏదో నామ్ కే వాస్తే అన్నట్టుగా కాకుండా మంచివాటినే ధరించాలని వైద్యులు తెలియజేస్తున్నారు. క్లాత్ మాస్క్ వాడటం వల్ల పెద్దగా ఉపయోగం ఉండదట. ఇంకా సర్జికల్ డిస్పోజబుల్ మాస్క్ లు, ఎన్ 95మాస్క్ లు ఇలా పలు రకాలు ఉన్నాయి. అయితే ఏ మాస్క్ అయినా రెండు లేదా మూడు లేయర్ల ఫేస్ మాస్క్ లను ధరించాలని డాక్టర్స్ తెలియజేస్తున్నారు. ముఖ్యంగా ఒక్క లేయర్ ఉన్న క్లాత్ మాస్కులు పెద్ద గాలి తుంపర్లను సమర్థంగా అడ్డుకోగలవే కానీ, ఒమిక్రాన్ రకంలో మాదిరి సూక్ష్మ తుంపర్లను నిలవరించలేవని చెబుతున్నారు.

అమెరికాకు చెందిన వ్యాధుల నియంత్రణ, నిరోధక విభాగం (సీడీసీ) ప్రతి ఒక్కరూ ఇళ్లల్లోనూ మాస్కులు ధరించాలని సూచించింది.ఒకటికి మించి ఎక్కువ లేయర్లతో కూడిన క్లాత్ మాస్కు కింద డిస్పోసబుల్ మాస్కు ధరించండి. పైన పెట్టే మాస్కు కింది మాస్కు పైనుంచి గడ్డం దిగువ భాగాన్ని కవర్ చేసే విధంగా ఉండాలి"అని సీడీసీ సూచించింది. తిరిగి వినియోగించడానికి పనికొచ్చే (రీయూజబుల్) మాస్కులను రోజుకు ఒకసారి అయినా శుభ్రం చేసుకోవాలని మార్గదర్శకాలు జారీ చేసింది. డిస్పోజబుల్ మాస్క్ అయితే ఒక పర్యాయం వాడిన తర్వాత పడేసేయాలని సూచించింది. మాస్క్ లకి లేయర్స్ ఎక్కువగా ఉంటేనే .. సూక్ష్మ గాలి తుంపర్లు మాస్క్ నుంచి రాకుండా ఉంటాయని, వైరస్ వ్యాప్తిలోకి వెళ్లకుండా నివారించడం సాధ్యపడుతుందట. సర్జికల్ మాస్క్ తో కలిపి ఒక్క లేయర్ ఉన్న క్లాత్ మాస్క్ ను వాడుకోవచ్చని తెలిపారు. లేదంటే రెస్పిరేటరీ మాస్కులు ధరించడం మంచిదట. అప్పుడే ఒమిక్రాన్ నుంచి రక్షించుకోగలుగుతామని చెబుతున్నారు.

# పిఆర్‌సిపై రెండు రోజుల్లో ప్రకటన: సీఎం జగన్ స్పష్టీకరణ



అమరావతి, జనవరి 6:పీఆర్సీ అంశంపై ఉద్యోగులతో సీఎం జగన్ సమావేశం ముగిసింది. జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ తో సీఎం సమావేశం జరిగింది. ఉద్యోగ సంఘాల నేతల అభిప్రాయాలను సీఎం తెలుసుకున్నారు. పీఆర్సీ, ఫిట్ మెంట్, ఇతర సమస్యలపై ఒక్కో సంఘం నుంచి వివరాలు సేకరించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఉద్యోగులకు సీఎం వివరించారు.

పీఆర్సీపై రెండు, మూడు రోజుల్లో ప్రకటన చేస్తామని సీఎం తెలిపారు. ఎంత మంచి చేయగలిగితే అంత మంచి చేస్తానని హామీ ఇచ్చారు. అన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తామన్నారు. ఉద్యోగులకు మంచి చేయాలన్న తపనతో ఉన్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మోయలేని భారాన్ని మోపకుండా కాస్త సానుకూల దృక్పథంతో ఉండాలని సీఎం జగన్ కోరారు.

## సీఎం జగన్ సానుకూలంగా స్పందించారు: ఉద్యోగ సంఘాల నేతలు

అమరావతి, జనవరి 6: ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో ఉద్యోగ సంఘాల నేతల భేటి ముగిసింది. ఈ సందర్భంగా పీఆర్సీపై రెండు మూడు రోజుల్లో మరోసారి సమావేశమై తుది నిర్ణయం తీసుకుంటామని సీఎం జగన్ వెల్లడించారు. ఉద్యోగులకు ఎంత మంచి చేయగలిగే అంత మంచి చేస్తానని భరోసా ఇచ్చారు. ఉద్యోగ సంఘాలు చెప్పిన అంశాలను స్వయంగా నోట్ చేసుకున్నట్లు తెలిపారు. అన్నింటినీ స్ట్రీమ్‌లైన్ చేయడానికి అడుగులు ముందుకేస్తామని, మెరుగ్గా చేయగలిగే దిశగా ప్రయత్నం చేస్తామని పేర్కొన్నారు.

మరోవైపు సీఎం వైఎస్ జగన్ ఉద్యోగ సానుకూల నిర్ణయాలను ఉద్యోగ సంఘాలు ప్రశంసించాయి. సచివాలయ వ్యవస్థతో గ్రామ స్వరాజ్యం తెచ్చారని ఉద్యోగ సంఘాలు కొనియాడాయి. 27 శాతానికి తగ్గకుండా ఫిట్ మెంట్ ఉండాలని సీఎం జగన్‌ను కోరినట్లు ఉద్యోగ సంఘాల నేత బొప్పరాజు తెలిపారు. తమ విజ్ఞప్తులపై సీఎం సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు. ఉద్యోగస్తులను సంతృప్తి పరచాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి ఉన్నారని, సానుకూల నిర్ణయం ఉంటుందని సీఎం వైఎస్ జగన్ చెప్పినట్లు వివరించారు. సీఎం తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటామని పేర్కొన్నారు. అదే విధంగా ఫిట్‌మెంట్ 34 శాతం ఇవ్వాలని సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి కోరారు.

# మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ'నారీ శక్తి పురస్కార్ - 2021' కొరకు దరఖాస్తులకు ఆహ్వానం

న్యూఢిల్లీ, జనవరి 6:మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ 2021 సంవత్సరానికి 'నారీ శక్తి పురస్కార్' కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

దేశంలో వివిధ రంగాల్లో మహిళల సాధికారతకు, వారి అభివృద్ధికి కృషి చేసిన మహిళలకు, మహిళా సంఘాలకు ఈ జాతీయ అవార్డులు ప్రతి సంవత్సరం ఇస్తారు.

2022 మార్చి 8న జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు 'నారీ శక్తి పురస్కారాలు' ఇవ్వడానికి మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ నిర్ణయించింది.

అర్హత ప్రమాణాలు, మార్గదర్శకాలు మరియు ఇతర వివరాలు https://wcd.nic.in/acts/guidelines-nari-shakti-puraskar-2021-onwards పోర్టల్‌లో లభిస్తాయి. దరఖాస్తులు/నామినేషన్లు కేవలం ఆన్‌లైన్‌లో www.awards.gov.inపోర్టల్ ద్వారా మాత్రమే పంపించాలి. దరఖాస్తులు/నామినేషన్లు సమర్పించడానికి చివరి తేదీ 2022 జనవరి 31.

మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ మహిళల సంక్షేమం కోసం పని చేసిన మహిళలకు, సంస్థలకు వారు వివిధ రంగాలలో చేసిన కృషిని గౌరవించడానికి ప్రతి సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తోంది.

# కోల్‌కత్తలో 'చిత్తరంజన్ నేశనల్ కేన్సర్ ఇన్ స్టిట్యూట్' కు చెందిన రెండో ఆవరణను జనవరి 7న ప్రారంభించనున్న ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, జనవరి 6:కోల్ కాతా లో 'చిత్తరంజన్ నేశనల్ కేన్సర్ ఇన్ స్టిట్యూట్ (సిఎన్ సిఐ)'కి చెందిన రెండో ఆవరణ ను ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2022 వ సంవత్సరం జనవరి 7వ తేదీ న మధ్యాహ్నం ఒంటి గంట వేళ కు వీడియో కాన్ఫరెన్స్ మాధ్యమం ద్వారా ప్రారంభించనున్నారు.

దేశవ్యాప్తం గా ఆరోగ్య రంగ సదుపాయాల ను విస్తరించాలన్న, అలాగే వాటి ని ఉన్నతీకరించాలన్న ప్రధాన మంత్రి దృష్టి కోణాని కి అనుగుణం గా ఈ సిఎన్ సిఐ లో రెండో ఆవరణ ను నిర్మించడం జరిగింది. సిఎన్ సిఐ కి కేన్సర్ రోగులు భారీ సంఖ్య లో వస్తున్నారు. దీనితో ఈ సంస్థ ను విస్తరించవలసిన అవసరం ఉందన్న భావన గత కొంత కాలం గా ఉంటోంది. ఈ అవసరాన్ని రెండో కేంపస్ ద్వారా తీర్చినట్లు అవుతుంది.

సిఎన్ సిఐ రెండో ఆవరణ ను 530 కోట్ల రూపాయల కు పై చిలుకు ఖర్చు తో నిర్మించడమైంది. ఈ సొమ్ము లో 75:25 నిష్పత్తి లో, దాదాపుగా 400 కోట్ల రూపాయల ను కేంద్ర ప్రభుత్వం అందించగా మిగిలిన సొమ్ము ను పశ్చిమ బంగాల్ ప్రభుత్వం సమకూర్చింది. ఈ కేంపస్ లో 460 పడకల తో సంపూర్ణ కేన్సర్ సెంటర్ యూనిట్ ను కేన్సర్ రోగ నిర్ధారణ, స్టేజింగ్, వైద్య చికిత్స, ఇంకా సంరక్షణ లకు సంబంధించిన అత్యంత ఆధునికమైనటువంటి మౌలిక సదుపాయాల హంగుల తో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఆవరణ లో న్యూక్లియర్ మెడిసిన్ (పిఇటి), 3.0 టెస్ లా ఎమ్ఆర్ఐ, 128 స్లైస్ సిటి స్కానర్, రేడియో న్యూక్లైడ్ థెరపీ యూనిట్, ఎండోస్కోపీ స్వీట్, ఆధునిక బ్రాంకిథెరపీ యూనిట్ లు వగైరా సౌకర్యాల ను సమకూర్చారు. ఈ కేంపస్ అధునాతన కేన్సర్ పరిశోధన సదుపాయం గా కూడా పని చేస్తుంది. ఇది కేన్సర్ రోగుల కు, ప్రత్యేకించి దేశం లోని తూర్పు ప్రాంతాలు మరియు ఈశాన్య ప్రాంతాల నుంచి వచ్చే కేన్సర్ రోగుల కు సంపూర్ణ సంరక్షణ ను అందించనుంది.

# జర్మనీ చాన్స్‌లర్ మాన్యశ్రీ ఓలాఫ్ శోల్జ్‌తో ఫోన్‌లో మాట్లాడిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, జనవరి 6:ఛాన్సలర్ గా పదవీబాధ్యతల ను చేపట్టిన మాన్య శ్రీ ఓలాఫ్ శోల్జ్ కు ప్రధాన మంత్రి అభినందనలు తెలియజేశారు. భారతదేశం-జర్మనీ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో పూర్వ చాన్స్ లర్ మాననీయురాలు ఎంజెలా మర్కెల్ అందజేసిన విశిష్ట తోడ్పాటు ను ఆయన ప్రశంసిస్తూ, ఈ సకారాత్మక గతి ని మాన్య శ్రీ ఓలాఫ్ శోల్జ్ నాయకత్వం లో ఇకమీదట కూడా కొనసాగించాలనే వచనబద్ధత ను వ్యక్తం చేశారు. జర్మనీ లోని కొత్త ప్రభుత్వం పక్షాన ప్రకటించినటువంటి పాలనపరమైన ప్రాధాన్యాల లోను మరియు భారతదేశం యొక్క ఆర్థిక దృష్టికోణం లోను మహత్వపూర్ణమైన సమన్వయం కనుపిస్తోందనే అంశం పట్ల నేతలు ఇద్దరు సమ్మతి ని వ్యక్తం చేశారు. పెట్టుబడి, ఇంకా వ్యాపార సంబంధాల ను పెంచడం సహా కొనసాగుతున్న సహకార కార్యక్రమాల ను సైతం వారు సమీక్షించారు. నూతన రంగాల లో ఆదాన ప్రదానా లోను మరియు సహకారం లో ను ఇకపై వైవిధ్యాన్ని తీసుకు రాగల అవకాశాల విషయం లో వారు తమ అంగీకారాన్ని వ్యక్తపరిచారు. విశేషించి, రెండు దేశాలు తమ తమ జలవాయు నిబద్ధతల ను సాధించుకొనేందుకు వీలు ఏర్పడేటట్లుగా జలవాయు సంబంధి కార్యకలాపాలలో మరియు హరిత శక్తి రంగం లో సహకారం తాలూకు సరికొత్త కార్యక్రమాన్ని ప్రారంభించాలన్న అభిలాష ను వారు వ్యక్తం చేశారు.మాన్య శ్రీ చాన్స్ లర్ శ్రీ ఓలాఫ్ శోల్జ్ కు మరియు జర్మనీ యొక్క ప్రజల కు నూతన సంవత్సర శుభాకాంక్షల ను ప్రధాన మంత్రి తెలియజేశారు. దీనితో పాటే ద్వైపాక్షిక అంతర్-ప్రభుత్వ సంప్రదింపుల తాలూకు తదుపరి సమావేశం కోసం గౌరవనీయ చాన్స్ లర్ తో త్వరలో భేటీ కావడం కోసం తాను ఉత్సాహం తో ఎదురుచూస్తున్నానని కూడా ప్రధాన మంత్రి అన్నారు.

# మణిపూర్‌లో రాబోయే అసెంబ్లీ ఎన్నికల సంసిద్ధతను ఈసీఐ సమీక్షించింది



న్యూఢిల్లీ, జనవరి 6:మణిపూర్‌లో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల సంసిద్ధతను సమీక్షించేందుకు ప్రధాన ఎన్నికల కమిషనర్ శ్రీ సుశీల్ చంద్ర, ఎన్నికల కమిషనర్ శ్రీ రాజీవ్ కుమార్ మరియు శ్రీ అనుప్ చంద్ర పాండేతో కలిసి ఈరోజు వర్చువల్ సమావేశాన్ని నిర్వహించారు. మణిపూర్‌లో రాష్ట్ర అసెంబ్లీ పదవీకాలం 19 మార్చి 2022న ముగుస్తుంది మరియు రాష్ట్రంలోని 60 అసెంబ్లీ స్థానాల్లో (40జనరల్ స్థానాలు; 1 ఎస్సీ మరియు 19 ఎస్టీ స్థానాలు) ఎన్నికలు షెడ్యూల్ చేయబడ్డాయి.

సమీక్షా సమావేశంలో ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీ, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్), ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ, నాగా పీపుల్స్ ఫ్రంట్ (ఎన్‌పిఎఫ్), నేషనల్ పీపుల్స్ పార్టీ వంటి రాజకీయ పార్టీల ప్రతినిధులు , పీపుల్స్ డెమోక్రటిక్ అలయన్స్‌లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కమిషన్‌ను సంప్రదించాయి. రాజకీయ పార్టీలు లేవనెత్తిన ప్రధాన సమస్యలలో ధన బలం, అక్రమ మద్యం, మాదక ద్రవ్యాలు మరియు ఓటర్లను ప్రభావితం చేయడానికి బెదిరింపుల గురించి ఆందోళనలు ఉన్నాయి. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా చూసేందుకు అభ్యర్థులు ఎన్నికల ఖర్చులపై గట్టి నిఘా పెట్టాలని రాజకీయ పార్టీలు అభ్యర్థించాయి. ప్రీ-పూల్ హింస గురించి ఆందోళన వ్యక్తం చేస్తూ, రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రక్రియ మరియు ఇతర సంబంధిత చర్యల సమయంలో తగిన భద్రతా బలగాలను మోహరించాలని డిమాండ్ చేశాయి. ప్రతి ఒక్కరి భద్రత కోసం కఠినమైన కోవిడ్ ప్రోటోకాల్‌ల అమలు గురించి కూడా రాజకీయ పార్టీలు ఆందోళన వ్యక్తం చేశాయి.

రాజకీయ పార్టీల సూచనలు, సమస్యలు మరియు ఆందోళనలను తాము పరిగణలోకి తీసుకున్నామని, రాష్ట్రంలో స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, భాగస్వామ్య, సమ్మిళిత, ప్రేరేపణ లేని మరియు కోవిడ్ సురక్షిత ఎన్నికలను నిర్వహించడానికి ఈసీఐ కట్టుబడి ఉందని కమిషన్ ప్రతినిధులకు హామీ ఇచ్చింది.

ఓటర్లను ప్రభావితం చేయడానికి అధిక డబ్బు వినియోగం మరియు ఇతర ప్రేరేపణలపై లేవనెత్తిన ఆందోళనలకు సంబంధించి ధనాన్ని దుర్వినియోగం చేయడం లేదా మంద బలం చూపడం లేదా స్వేచ్ఛాయుతమైన మరియు నిష్పక్షపాతమైన ఎన్నికలలో ప్రభుత్వ యంత్రాంగం యొక్క పక్షపాత ప్రవర్తనను సహించేది లేదని కమిషన్ పునరుద్ఘాటించింది. ఇలాంటి తప్పు చేసిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఈసీ శ్రీ సుశీల్ చంద్ర స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రేరేపణ రహిత ఎన్నికలు జరిగేలా కట్టుదిట్టమైన నిఘా కోసం వ్యయ పరిశీలకులను నియమించనున్నట్లు ఆయన తెలిపారు. ఎంసిసి ఉల్లంఘనల సత్వర పరిష్కారం కోసం ఫిర్యాదులను నమోదు చేయడానికి ఈసీఐకు చెందిన సి-విజిల్ యాప్ పనితీరు మరియు టోల్ ఫ్రీ నంబర్ 1950 గురించి కూడా శ్రీ చంద్ర వివరించారు.

స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా మరియు శాంతియుతంగా పోలింగ్ జరిగేలా చూసేందుకు సున్నితమైన పోలింగ్ ప్రాంతాలలో అవసరమైన చోట వెబ్‌కాస్టింగ్/వీడియోగ్రఫీ,సిఏపిఎఫ్ సిబ్బందిని మరియు మైక్రో అబ్జర్వర్‌లను నియమించడం వంటి చర్యలను ఈసీఐ చేపడుతుందని ప్రతినిధులకు కమిషన్ హామీ ఇచ్చింది.

రాష్ట్రంలో మొదటిసారిగా, 80 ఏళ్లు దాటిన వృద్ధులు, పిడబ్లుడి ఓటర్లు మరియు కోవిడ్-19 అనుమానితులు లేదా ప్రభావిత ఓటర్లకు ఎన్నికల సమయంలో పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించబడుతుందని కమిషన్ తెలియజేసింది.

పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం ఒక ఐచ్ఛిక సౌకర్యం మరియు ఓటింగ్ యొక్క పూర్తి గోప్యతను నిర్ధారిస్తుంది.

ప్రక్రియ సమయంలో అభ్యర్థుల ప్రతినిధులు ఉంటారు మరియు మొత్తం ప్రక్రియ వీడియోగ్రాఫ్ చేయబడుతుంది. రాష్ట్రంలో 14,565 మంది దివ్యాంగులు మరియు 41,867 మంది సీనియర్ సిటిజన్లు (80+) గుర్తించబడ్డారు.

అనంతరం ప్రధాన కార్యదర్శి మరియు రాష్ట్ర పోలీసు నోడల్ అధికారితో కమిషన్ పరిపాలన, లాజిస్టిక్స్, బడ్జెట్, లా ఉ ఆర్డర్ మరియు ఎన్నికల సంబంధిత ఏర్పాట్లపై చర్చించింది. కమిషన్ మొత్తం ఎన్నికల సంసిద్ధత మరియు శాంతిభద్రతల విషయాలను చీఫ్ సెక్రటరీ ఉ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌తో సమీక్షించింది.

పోలింగ్ సిబ్బంది అందరికీ 100% టీకాలు వేయడం, సరైన శానిటైజేషన్ మరియు పోలింగ్ స్టేషన్ల వద్ద సామాజిక దూరంతో సురక్షితమైన ఎన్నికల నిర్వహణపై ఈ సమీక్షలో కమిషన్ దృష్టి సారించింది. మణిపూర్‌లో టీకా రేటు తక్కువగా ఉండటంపై సీఈసీ శ్రీ చంద్ర తన ఆందోళనను మణిపూర్ చీఫ్ సెక్రటరీకి తెలియజేసి, దానిని వేగవంతం చేయాలని కోరారు.

కోవిడ్ సామాజిక దూర నిబంధనలను దృష్టిలో ఉంచుకుని, కమిషన్ ప్రత్యేకంగా కొన్ని ప్రస్తుత నిబంధనలను పునఃపరిశీలించింది. ఫలితంగా, ఒక పోలింగ్ స్టేషన్‌లో గరిష్ట సంఖ్యలో ఓటర్ల సంఖ్య 1500 నుండి 1250కి తగ్గించబడింది.

ఇది ప్రతి పోలింగ్ స్టేషన్‌కు గణనీయంగా తక్కువ సంఖ్యలో ఓటర్లను నిర్ధారిస్తుంది. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీటి సౌకర్యం, నీటి సౌకర్యంతో కూడిన టాయిలెట్లు, ర్యాంపులు, వీల్‌చైర్లు, విద్యుత్తు, షేడ్స్ వంటి కనీస సౌకర్యాలు ఉండేలా చూడాలని సీఈవోను ఆదేశించారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్ల కోసం కమ్యూనికేషన్ షాడో పోలింగ్ స్టేషన్లను గుర్తించాలని కమిషన్ ఆదేశించింది.

శాంతిభద్రతల సమస్యలను సమీక్షిస్తూ, రాష్ట్రంలో లైసెన్స్ పొందిన ఆయుధాల నిక్షేపణను వేగవంతం చేయాలని కమిషన్ ఆదేశించింది. మద్యం, మాదకద్రవ్యాలు, ఉచితాలు మరియు నగదు పంపిణీని సమర్థవంతంగా తనిఖీ చేయాలని మరియు చట్టవిరుద్ధ కార్యకలాపాలతో ఎన్నికల ప్రక్రియ దెబ్బతినకుండా చూసుకోవాలని ఆదేశించారు.

సరిహద్దుల గుండా చట్టవిరుద్ధమైన రవాణా మరియు చొరబాట్లు లేకుండా చూసేందుకు అంతర్జాతీయ సరిహద్దులో కఠినమైన నిఘా ఉంచాలని కూడా సిఈసీ ఆదేశించింది.

ఎన్నికల ప్రక్రియలో అందిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని, అందుకు పటిష్టమైన యంత్రాంగం ఉండేలా చూడాలని కూడా కమిషన్ సిఈఓని ఆదేశించింది. ప్రత్యేక సమ్మరీ రివిజన్ 2022 తరువాత, ఈ రోజు ఓటర్ల జాబితా ప్రచురించబడింది మరియు రాష్ట్రంలో మొత్తం 20,34,966 మంది ఓటర్లు నమోదు చేసుకున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో లింగ నిష్పత్తి 2017లో 1046 నుండి 1065కి పెరిగింది మరియు 38,384 మంది మొదటిసారి ఓటర్లు (18-19 సంవత్సరాలు) నమోదు చేసుకున్నారు, ఇది 2017తో 0.56%తో పోలిస్తే మొత్తం ఓటర్లలో 2.6%.

# ఏపీలో ఇంటర్ విద్యార్థులకు ఎల్లుండి నుంచి 9 రోజుల పాటు సెలవులు

అమరావతి, జనవరి 6:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెల 8వ తేదీ నుంచి జనవరి 16వ తేదీ వరకు అంటే ఏకంగా 9 రోజుల పాటు సెలవులు ప్రకటించింది ఆంధ్ర ప్రదేశ్ ఇంటర్ బోర్డ్ నిర్ణయం తీసుకుంది ఇంటర్ బోర్డు. కరోనా మహమ్మారి విజృంభణ, సంక్రాంతి పండుగ నేపథ్యంలో?ఈ సెలవులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని జూనియర్ కాలేజీలకు సెలవులు వర్తిస్తాయని ఇంటర్మీడియట్ బోర్డ్ పేర్కొంది. సెలవు దినాల్లో క్లాసులు నిర్వహిస్తే కాలేజీలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేసింది బోర్డు. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు కూడా ఇంటర్ బోర్డు జారీ చేసింది. ఇదిలా ఉండగా.. అటు పాఠశాలలకు కూడా ఏపీ సర్కార్ సెలవులు ప్రకటించిన సంగతి తెలిసిందే.

# టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి - ముగ్గురు గుట్కా స్మగ్లర్ల అరెస్ట్



వరంగల్ జనవరి 6: తెలంగాణ సర్కార్ నిషేధించిన గుట్కా, పొగాకు ఉత్పత్తుల అక్రమ రవాణా యథేచ్ఛగా, నిరాటంకంగా సాగుతూనే ఉంది. గుట్కా స్మగ్లర్లపై టాస్క్ ఫోర్స్ పోలీసులు నిఘా వేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొంటున్నారు. గుట్కా మాఫియా తమ దందాకు ముగింపు పలుకకుండా కొనసాగిస్తూనే ఉన్నారు. ప్రభుత్వం నిషేధం విధించిన పొగాకు ఉత్పత్తులను సరఫరా చేస్తున్నట్టు వరంగల్ టాస్క్ ఫోర్స్ ఇన్ స్పెక్టర్ సంతోష్ నేతృత్వంలో దాడులు చేశారు. వారి వద్ద నుండి 4 లక్షల 26 వేల 5 వందల విలువ చేసే పొగాకు ఉత్పత్తుల నిల్వలను స్వాధీనం చేసుకున్నారు.

ముగ్గురు గుట్కా స్మగ్లర్లను అరెస్ట్ చేశారు. మరో ఇద్దరు స్మగ్లర్లు పరారీలో ఉన్నారు. ఒక ఇటియాస్ కారు, ఒక ఆటో, రెండు మొబైల్ ఫోన్లను సీజ్ చేశారు. మడికొండ కు చెందిన రవికంటి.చంద్ర శేఖర్( 55), స్టేషన్ ఘన్ పూర్ మండలం రాఘవపూర్ కు చెందిన చింతకింది నరేందర్ (33), కాజీపేట, విష్ణుపురి కి చెందిన ఎంజాల దేవేందర్ లను అరెస్ట్ చేశారు. దేశాయ్ తండా కు చెందిన భూక్య సురేష్, భూక్య వెంకటేష్ లు పరారీలో ఉన్నారు. స్టేషన్ ఘన్ పూర్ చుట్టూ పక్కల ప్రాంతాల్లో గుట్కా, పొగాకు ఉత్పత్తులను బీదర్ నుండి అక్రమ రవాణా ద్వారా దిగుమతి చేసుకొంటూ అమ్మకాలు సాగిస్తున్నారు. గుట్కా స్మగ్లర్లంతా పాత కాపులు కావడం, వారిపై గుట్కా అక్రమ విక్రయాలు జరిపిన కేసులు ఉన్నాయి. తదుపరి చర్యల కోసం చిల్పూర్ పోలీసులకు అప్పగించారు.

# సంక్రాంతిలోగా ఇంజినీరింగ్ మూడో విడత కౌన్సెలింగ్

అమరావతి, జనవరి 6:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యార్థుల ఆందోళనల దృష్ట్యా ఇంజినీరింగ్, డిగ్రీ మూడో విడత కౌన్సెలింగ్ నిర్వహించబోతున్నామని ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ. కె.హేమచంద్రారెడ్డి వెల్లడించారు. రెండో విడతనే తుది విడతగా నిర్వహించామని, అయితే అనంతరం విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి వచ్చిన వేలాది వినతుల మేరకు సంక్రాంతిలోగా మూడో విడత పూర్తి చేయనున్నామని స్పష్టం చేశారు. మంగళగిరిలోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన గతేడాది నిర్వహించిన కార్యక్రమాలు, రాబోయే ఏడాదికి నిర్దేశించుకున్న లక్ష్యాలు వివరించారు. ఈ నెల 11 నుంచి ఆర్- సెట్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. కోవిడ్ విపత్తులోనూ విద్యార్థులు అకడమిక్ ఇయర్ కోల్పోకుండా చర్యలు తీసుకున్నామని, జాతీయ నూతన విద్యావిధానాన్ని దేశంలోనే పూర్తిస్థాయిలో అమలు చేసి జీఈఆర్ మెరుగవుతున్న రాష్ట్రంగా ఏపీ నిలుస్తోందని వివరించారు. తద్వారా రెండేళ్లలో 60 వేల మంది విద్యార్థులు అదనంగా కళాశాలల్లో చేరారని తెలిపారు.

## క్యూఏసీ ద్వారా అన్ని కళాశాలలకూ అక్రిడిటేషన్..

రాష్ట్రంలో ఆనర్స్ డిగ్రీలో పది నెలల ఇంటర్న్‌షిప్ ప్రవేశపెట్టామని, మల్టిపుల్ ఎగ్జిట్ అవకాశం కల్పిస్తున్నామని హేమచంద్రారెడ్డి తెలిపారు. ఉన్నత విద్యాప్లానింగ్ బోర్డును దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో ఏర్పాటు చేసి, ఐఐటీ, ఎన్ఐటీ వంటి కేంద్ర సంస్థలతో భాగస్వామ్యమవుతూ విద్యావ్యవస్థను బలోపేతం చేస్తున్నామన్నారు.

# కారు, బైక్ ఢీకొని : ఇద్దరు మృతి



నిజామాబాద్, జనవరి 6:కారు, బైక్ ఢీకొన్న రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతిచెందిన విషాద ఘటన నిజామాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది. జిల్లాలోని వేల్పూర్ మండలంలోని లక్కోర గ్రామం 63వ జాతీయ రహదారిపై కారు బైక్ ఢీకొట్టడంతో ఇద్దరు మృతిచెందారు. ఈప్రమాదంలో మృతులు జక్రాన్ పల్లి మండలం తొర్లికొండ గ్రామానికి చెందిన అన్వేష్ (19) శివ (20) గా గుర్తించారు.

# వైకుంఠ ద్వారా దర్శనం టికెట్ల కోటాను పెంచిన టీటీడీ

తిరుపతి, జనవరి 6:తిరుమల తిరుపతి దేవస్థానం తిరుమల, తిరుపతి వాసులకు గుడ్‌న్యూస్ చెప్పింది. స్థానిక భక్తుల సౌకర్యార్థం వైకుంఠ ద్వార దర్శనం టికెట్ల కోటాను టీటీడీ పెంచింది. ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి చొరవతో స్థానికులకు వైకుంఠ ద్వారా దర్శనం టికెట్ల కోటా పెరిగింది. ముందుగా రోజుకి 5 వేల చొప్పున మొత్తం 50 వేల మందికి దర్శన టికెట్లను కేటాయించాలని భావించింది టీటీడీ.. అయితే, ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి చొరవతో ఆ సంఖ్య రెట్టింపు అయ్యింది.. రోజుకి 10 వేల చొప్పున మొత్తం లక్ష టికెట్లను స్థానికులకు వైకుంఠ ద్వారా దర్శనం కోసం టీటీడీ కేటాయించేందుకు అంగీకరించింది. ఈ నెల 9వ తేదీన లేదా 11వ తేదీన గానీ స్థానికులకు వైకుంఠ ద్వారా దర్శనం టికెట్లను కేటాయించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం ఏర్పాట్లు చేస్తోంది.

# వాయిదా పడిన మెదక్ జిల్లా పరిషద్ సాధారణ సర్వ సభ్య సమావేశం

### -జిల్లా పరిషద్ ముఖ్య కార్యనిర్వహణాధికారి శైలేష్.

మెదక్, జనవరి 6(నేటినిజం ప్రతినిధి)ఈ నెల 8 నజరగవలసిన జిల్లా పరిషద్ సాధారణ సర్వ సభ్య సమావేశం తాత్కాలికంగా వాయిదా వేశామని జిల్లా పరిషద్ ముఖ్య కార్యనిర్వహణాధికారి శైలేష్ ఒక ప్రకటనలో తెలిపారు. కరోనా కొత్త వేరియంట్ ఓమిక్రాన్ విస్తరిస్తూ ఆందోళన కలిగిస్తున్న నేపధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించరాదని ఈ నెల ఒకటిన ఉత్తర్వులు జారీచేసిందని తెలిపారు. అట్టి ఉత్తర్వుల కనుగుణంగా జిల్లా పరిషద్ చైర్ పర్సన్ 8 న నిర్వహించతలపెట్టిన జనరల్ బాడీ సమావేశాన్ని వాయుదా వేస్తూ నిర్ణయం తీసుకున్నారని అన్నారు. కావున జిల్లా ప్రాదేశిక సభ్యులు, జిల్లా అధికారులు ఇట్టి విషయాన్ని గమనించ వలసినదిగా కోరుతూ సమావేశాన్నినిర్వహించే తేది తరువాత తెలియపరుస్తామని అన్నారు.

# కోవిడ్ ఆంక్షలను అతిక్రమిస్తే చర్యలు తప్పవు..!

### -జిల్లా ఎస్పీ రమణ కుమార్.

సంగారెడ్డి జనవరి 5 (నేటినిజం ప్రతినిధి) రోజు, రోజుకి విస్తరిస్తున్న కరోన కొత్త వేరియంట్ ఒమిక్రాన్ ను నియంత్రించడంలో భాగంగా ఆంక్షలను విధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది. ఈ ఉత్తర్వులను అనుసరించి సంగారెడ్డి జిల్లా పరిధిలో నేటి నుండి మొదలుకొని 10-01-2022 తారీకు వరకు ఎలాంటి ర్యాలీలు, మతపరమైన, రాజకీయ, సాంస్కృతిక కార్యక్రమాలు, బహిరంగసభలు మరియు సమావేశాలు నిర్వహించటం నిషేదించబడటంతో పాటు, ప్రజలందరూ తప్పనిసరిగా మాస్కులను ధరించి, భౌతిక దూరాన్ని పాటించాల్సి వుంటుంది. పాఠశాలల్లో మరియు కళాశాలలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు కూడా తప్పనిసరిగా మాస్క్ లు ధరించి, భౌతిక దూరాన్ని పాటించాలి. ఈ నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఒమిక్రాన్ వేరియంట్ నియంత్రణలో భాగంగా ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించి, ప్రభుత్వం విధించిన ఆంక్షల అమలుకు తమవంతు సహకారాన్ని అందించి పోలీసులకు సహకరించగలరని కోరుతున్నాము.

# బండి సంజయ్ ను కలిసిన మొవ్వ సత్యనారాయణ



హైదరాబాద్, జనవరి 6: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ను బీజేపీ రాష్ట్ర నాయకులు మొవ్వ సత్యనారాయణ ఇవాళ కలిశారు. కరీంనగర్ లో జైలు నుంచి విడుదలైన సందర్భంగా బండి సంజయ్ ను మొవ్వ సత్యనారాయణ కలిశారు. ఇటీవలే బండి సంజయ్ ను ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిరసన తెలుపుతుండగా పోలీసులు అరెస్ట్ చేసిన విషయం విదితమే.

# మోదీ తిరుగు ప్రయాణంపై విచారణ చేపట్టాలి: మాయావతి

లఖ్‌నవూ,జనవరి 6: భద్రతా కారణాల వల్ల పంజాబ్ వెళ్లిన ముఖ్యమంత్రి అన్ని కార్యక్రమాలను రద్దు చేసుకుని ఢిల్లీకి తిరుగు ప్రయాణం అవ్వడంపై బహుజన్ సమాజ్ పార్టీ అధినేత మాయావతి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానమంత్రికే భద్రత లేదని, ఈ విషయాన్ని అత్యంత తీవ్రమైన అంశంగా భావించాలని ఆమె పేర్కొన్నారు. పంజాబ్‌లో బుధవారం జరిగిన సంఘటనపై ఆమె తన అధికారిక ట్విట్టర్ ఖాతా ద్వారా స్పందించారు.

"ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇటీవల పంజాబ్ పర్యటన సందర్భంగా జరిగిన భద్రతా లోపం చాలా ఆందోళన కలిగిస్తోంది. ఈ సంఘటనను చాలా తీవ్రంగా తీసుకోవాల్సిన అవసరం ఉంది. దీనికి కారణమైన దోషులపై తగిన చర్యలు తీసుకుని భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే ఉన్నత స్థాయి నిష్పాక్షిక విచారణ అవసరం. పంజాబ్ తదితర రాష్ట్రాల్లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఈ ఘటనపై రాజకీయ దుమారం, ఆరోపణలు, రాజకీయాలు చేయడం సరికాదు. ఘటనకు సంబంధించి రాజకీయాలకు విరామం ఇచ్చి, న్యాయమైన దర్యాప్తునకు అనుమతినివ్వాలని కోరుతున్నాను" అని మాయావతి ట్వీట్ చేశారు.

# ఏపీలో 'మా' ఎన్నికలకు రంగం సిద్ధం

అమరావతి, జనవరి 6:ఏపీలో 'మా' ఎన్నికలకు అంతా సిద్ధం చేసినట్లుగా సంస్థ వ్యవస్థాపకుడు, దర్శకుడు దిలీప్ రాజా అధికారికంగా తెలియజేశారు. ప్రస్తుతం నామినేషన్ల ప్రక్రియ మొదలైందని, నాయకత్వ లక్షణాలున్న ఎవరైనా ఎన్నికల్లో పోటీ చేయవచ్చని ఆయన తెలిపారు. పోటీ చేసే అభ్యర్థులు విధిగా భారతీయులు అయి ఉండాలని, అలాగే విధిగా మా ఏపీలో సభ్యత్వం కలిగి ఉండాలని ఆయన చెప్పారు. ఎన్నికల తేదీని మార్చ్ 31 అనంతరం ఎన్నికల అధికారి ప్రకటిస్తారని ఆయన వెల్లడించారు.

ఈ సందర్భంగా దిలీప్ రాజా మాట్లాడుతూ.. " గతంలో కరోనా వలన యూనియన్ నియమ నిబంధనల మేరకు సకాలంలో ఎన్నికలు నిర్వహించలేకపోయాం. ప్రస్తుతం కార్యవర్గంలో అధ్యక్షులుగా ఉన్న సీనియర్ నటి కవిత, ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు, కార్యదర్శి అన్నపూర్ణల పదవీ కాలం ముగిసింది. అలాగే జాయింట్ సెక్రటరీగా ఉన్న సీనియర్ హాస్య నటి శ్రీలక్ష్మి తెలంగాణా 'మా' ఎన్నికల్లో పోటీ చేసిన కారణంగా ఆమెను పదవి నుంచి.. నియమ నిబంధనల మేరకు రెండు యూనియన్‌లలో ఉండే అవకాశం లేదు కాబట్టి ఆమెను మా ఏపి నుండి తొలగించడం జరిగింది.

రాష్ట్ర విభజన అనంతరం విభజన చట్టం నిబంధనల మేరకు ఏపీలో సినీ పరిశ్రమ అభివృద్ధి కావాలనే ఆలోచనతో 2018లో మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ 24 విభాగాలతో యూనియన్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హెచ్ - 196 నంబర్ తో 14.2.2018 న ఆమోదించింది. 24 విభాగాలకు చెందిన 400 మంది టెక్నీషియన్లు, నటీనటులు ఇందులో సభ్యులుగా ఉన్నారు.

ఈ ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే వారెవరైనా భారతీయుడు అయి ఉంటే చాలు. నాయకత్వ లక్షణాలున్న ఎవరైనా ఎన్నికల్లో పోటీ చేయవచ్చు. అయితే పోటీ చేసే అభ్యర్థులు విధిగా భారతీయులు అయి ఉండాలని, అలాగే విధిగా మా ఏపీలో సభ్యత్వం కలిగి ఉండాలి. 24 విభాగాల్లో పలు శాఖల్లోని సాంకేతిక నిపుణులు కూడా ఎన్నికలలో పోటీ చేయవచ్చు. ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే వారు 'మా ఏపి ఎన్నికలు, మా ఏపీ కార్యాలయం, ఆలపాటి నగర్, సుల్తానాబాద్, తెనాలి 522 201, ఆంధ్రప్రదేశ్' చిరునామాకు తమ దరఖాస్తును తెల్ల కాగితంపై రాసి పంపాలి. అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి, ట్రెజరర్, ఈసీ మెంబర్లకు ఎన్నికలు జరుగుతాయి. ప్రస్తుతం నామినేషన్ల స్వీకరణ జరుగుతుంది. ఎన్నికల తేదీని మార్చ్ 31 అనంతరం ఎన్నికల అధికారి ప్రకటిస్తారు.." అని తెలిపారు.

# రూ. 653 కోట్ల కస్టమ్స్ సుంకాన్ని ఎగవేసిన ఎం/ఎ స్ షియోమీ టెక్నాలజీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్

న్యూఢిల్లీ, జనవరి 6:నిఘావర్గాలు షియోమీ టెక్నాలజీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (షియోమీ ఇండియా) తక్కువ మూల్యాంకనాన్ని చూపుతూ కస్టమ్స్ సుంకాన్ని ఎగవేస్తోందని ఇచ్చిన సమాచారం ఆధారంగా డైరెక్టొరేట్ ఆఫ్ రెవిన్యూ ఇంటెలిజెన్స్ (డిఆర్ ఐ) షియోమీ ఇండియా, దాని కాంట్రాక్టు ఉత్పత్తిదారులపై దర్యాప్తును ప్రారంభించింది. దర్యాప్తు సందర్భంగా, డిఆర్ ఐ షియోమీ ఇండియా ఆవరణలపై సోదాలను నిర్వహించింది. ఇందులో భాగంగా, ఒప్పందపు బాధ్యత కింద క్వాల్కం యుఎస్ఎ, బీజింగ్ షియోమీ మొబైల్ సాఫ్ట్‌వేర్ కంపెనీ లిమిటెడ్ కు రాయల్టీని, లైసెన్స్ ఫీజును చెల్లిస్తున్నట్టు నేరారోపణను సూచించే పత్రాలను డిఆర్ ఐ స్వాధీనం చేసుకుంది. షియోమీ ఇండియాలోని కీలక వ్యక్తులు, దాని ఒప్పంద ఉత్పత్తిదారుల వివరణలను నమోదు చేశారు. ఈ సందర్భంగా షియోమీ ఇండియా డైరెక్టర్లలో ఒకరు చెల్లింపుల అంశాన్ని ధ్రువీకరించారు.

డిఆర్ ఐ నిర్వహించిన దర్యాప్తు సందర్భంగా, షియోమీ ఇండియా ఎంఐ బ్రాండ్ మొబైల్ ఫోన్ల అమ్మకాల నిమగ్నమై ఉన్నట్టు వెల్లడికావడమే కాక, ఈ మొబైల్ ఫోన్లను షియోమీ ఇండియా దిగుమతి చేసుకోవడమో లేదా షియమో ఇండియా కాంట్రాక్టు ఉత్పత్తిదారులు మొబైల్ ఫోన్ల విడిభాగాలను, అంతర్భాగాలను దిగుమతి చేసుకొని ఇక్కడ కూరుస్తున్నట్టుగా తేలింది. కాంట్రాక్టు ఉత్పత్తిదారులు ఉత్పత్తి చేసిన ఎంఐ బ్రాండు మొబైల్ ఫోన్లను కాంట్రాక్టు ఒప్పందం ప్రకారం కేవలం షియోమీ ఇండియా విక్రయిస్తుంది.

డిఆర్ ఐ దర్యాప్తు సందర్భంగా సేకరించిన ఆధారాలు, షియోమీ ఇండియా లేక కాంట్రాక్టు ఉత్పత్తిదారులు దిగుమతి చేసుకున్న వస్తువుల అంచనా విలువలో షియోమీ ఇండియా చెల్లించిన రాయల్టీ మొత్తాన్ని చేర్చలేదని సూచిస్తున్నాయి. ఈ రకమైన చర్య- కస్టమ్స్ చట్టం, 1962, కస్టమ్స్ వాల్యుయేషన్ (దిగుమతి చేసుకున్న విలువ నిర్ధారణ) నిబంధనలు 2007 లోని సెక్షన్ 14ను ఉల్లంఘించడమే. లావాదేవీల విలువలో రాయల్టీని, లైసెన్స్ రుసుమును చేర్చకపోవడం ద్వారా లాభాన్ని ఆర్జించే యజమానిగా షియోమీ ఇండియా దిగుమతి చేసుకున్న మొబైల్ ఫోన్లు, వాటి భాగాలపై కస్టమ్స్ డ్యూటీని ఎగవేస్తోంది.

డిఆర్ ఐ దర్యాప్తును పూర్తి చేసిన తర్వాత ఎం/ఎస? షియోమీ టెక్నాలజీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు కస్టమ్స్ చట్టం , 1962లోని అంశాల కింద 01.04.2017 నుంచి 30.06.2020 వరకు రూ. 653 కోట్ల సుంకాన్ని చెల్లించవలసిందిగా మూడు షోకాజ్ నోటీసులను జారీ చేసింది.

# 2021-22 ఆర్థిక సంవత్సరానికి అటల్ పెన్షన్ యోజనలో ఇప్పటివరకు 65 లక్షల మంది నమోదు

న్యూఢిల్లీ, జనవరి 6:అటల్ పెన్షన్ యోజన (ఏపీవై) ప్రారంభమైన ఆరున్నర సంవత్సరాలలో ఇప్పటి వరకు 3.68 కోట్ల మంది తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు మెరుగైన పనితీరు నమోదయింది. 65 లక్షల కంటే ఎక్కువ మంది సబ్‌స్క్రైబర్‌లు ఈ పథకం కింద నమోదయ్యారు, ఇది పథకం ప్రారంభించినప్పటి నుండి ఇదే కాలంలో జరిగిన అత్యధిక నమోదు.

నమోదులలో స్త్రీ, పురుషుల సబ్‌స్క్రిప్షన్ నిష్పత్తి 56:44 శాతంగా మెరుగుపడింది. నిర్వహణలో ఉన్న ఏపీవై ఆస్తి విలువ దాదాపు రూ. 20,000 కోట్లు. అసంఘటిత రంగాలలోని పౌరులకు వృద్ధాప్య ఆదాయ భద్రత కల్పించే లక్ష్యంతో గౌరవనీయులైన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2015 మే 9వ తేదీన భారత ప్రభుత్వ ప్రధాన సామాజిక భద్రతా పథకం ఏపీవైని ప్రారంభించారు.

అటల్ పెన్షన్ యోజనను నిర్వహిస్తున్న 'పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీల (పీఎఫ్‌ఆర్‌డీఐ) ఛైర్మన్ శ్రీ సుప్రతిమ్ బందోపాధ్యాయ మాట్లాడుతూ "సమాజంలోని అత్యంత బలహీన వర్గాలను పెన్షన్ పరిధిలోకి తీసుకువచ్చే ఘనత

పబ్లిక్, ప్రైవేట్ బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, చెల్లింపుల బ్యాంకులు, చిన్న ఫైనాన్స్ బ్యాంకులు, సహకార బ్యాంకులు, పోస్టల శాఖ, రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీల ద్వారా అందించబడిన మద్దతు వారి అలుపెరగని కృషితోనే సాధ్యమైంది." అని అన్నారు. "ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కోటి మంది ఎన్‌రోల్‌మెంట్‌ను సాధించడం తో పాటు, దేశంలో పెన్షన్ సంతృప్తతను సాధించే పనిని మేము కలిగి ఉన్నాము మరియు దానిని సాధించడానికి మేము నిరంతరం చురుకైన కార్యక్రమాలను చేపడతాము" అని పీఎఫ్‌ఆర్‌డీఏ ఛైర్మన్ వివరించారు. 18-40 సంవత్సరాల వయస్సు గల భారతీయ పౌరులు ఎవరైనా బ్యాంక్ ఖాతాను కలిగి ఉన్నవారు ఏపీవై సభ్యత్వాన్ని పొందవచ్చు. వీరికి ప్రత్యేకత కలిగిన మూడు విశిష్ట ప్రయోజనాలు అందించ బడుతాయి. ఇందులో మొదటిది.. ఇది 60 సంవత్సరాలు నిండిన వారికి రూ.1000 నుండి రూ.5000 వరకు కనీస హామీ పెన్షన్‌ను అందించబడుతుంది, రెండవది చందాదారుని మరణంతో జీవిత భాగస్వామికి మరియు చివరగా, చందాదారులిద్దరూ మరణించిన సందర్భంలో పెన్షన్ మొత్తం జీవితకాలం వరకు హామీ ఇవ్వబడుతుంది. మరియు జీవిత భాగస్వామి, మొత్తం పెన్షన్ కార్పస్ నామినీకి చెల్లించబడుతుంది.

# ఈ గవర్నెన్స్ పై జాతీయ సదస్సును ప్రారంభించనున్న డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, జనవరి 6:భారత ప్రభుత్వానికి చెందిన మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ , పాలనా సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల విభాగం (డిఎఆర్ పిజి) , తెలంగాణా రాష్ట్రప్రభుత్వంతో కలిసి ఈ - గవర్నెన్స్ (ఎన్ సిఇజి) 2020-21 పై 24వ సదస్సును హైదరాబాద్‌లో జనవరి 7-8 తేదీలలో నిర్వహిస్తుంది. ఇండియా టెకాడే : కొవిడ్ మహమ్మారి అనంతర ప్రపంచంలో డిజిటల్ పాలన అనేది ఈ సదస్సు థీమ్ గా ఉంది. ఈ సదస్సును , ముఖ్య అతిధి, గౌరవనీయ శాస్త్ర సాంకేతిక , భూ విజ్ఞాన శాస్త్రాల శాఖ సహాయ మంత్రి (స్వతంత్రఛార్జి), ప్రధాన మంత్రి కార్యాలయ శాఖ సహాయమంత్రి, సిబ్బంది, ప్రజా ఫిర్యాదుల, పెన్షన్లు, అణు ఇంధన శాఖ, అంతరిక్ష శాఖ సహాయమంత్రి, డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రారంభిస్తారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్, మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి, పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి శ్రీ కె. తారకరామారావు కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తారు.

ఈ గవర్నెన్సు 2021 కి సంబంధించి జాతీయ అవార్డులను ప్రకటిస్తారు. వీటిని కేంద్ర ,రాష్ట్ర, జిల్లా స్థాయిలోని ఈ గవర్నెన్సు కార్యక్రమాలు, విద్యా సంస్థలు. పరిశోధనల సంస్థలు పబ్లిక్ సెక్టర్ అండర్ టేకింగ్ లకు సంబంధించి 6 కేటగిరీలలో 26 ఈ గవర్నెన్సు కార్యకలాపాల కింద ఈ అవార్డులు అందజేస్తారు. వీటిలో 12 స్వర్ణపతకాలు, 13 రజత పతకాలు, 1 జ్యూరీ అవార్డు ఉన్నాయి. డిజిటల్ ఇన్నొవేషన్ కార్యక్రమం పరిపాలనకు సంబంధించి రాగల దశాబ్దంలో కీలకపాత్ర పోషించనుంది. అందువల్ల భవిష్యత్‌లో డిజిటల్ పాలనను ఊతం ఇచ్చే సాంకేతికత, అంశాలపై సంభాషణ అవసరమౌతుంది. ఈ సదస్సు ఈ సాంకేతికతలకుసంబంధించి చర్చించేందుకు ఒక వేదిక కానుంది. ఇందుకు ఆయా రంగాలలోని ప్రముఖులను ఆహ్వానించి వారి విజ్ఞానాన్ని, వారి ఆలోచనలను ఈ అంశాలపై పంచుకునేట్టు చేయడం జరుగుతుంది.

ఈ అంశాలపై బ్రేకవుట్ సెషన్‌లుకూడా ఉంటాయి. 2021 యూనికార్న్ లు : ఆవిష్కరణల శక్తి ప్రదర్శన, జిల్లా స్థాయిలో డిజిటల్ ఎక్సలెన్స్, సీమ్‌లెస్, మానవ జోక్యం లేకుండా సాంకేతికత సహాయంతో ఎండ్ టు ఎండ్ సేవలు ,ఈ గవర్నెన్స్ నిరంతరాయంగా కొనసాగేట్టుచూడడం, ఉత్తమ విధానాలు ఇందులో ఉన్నాయి. తెలంగాణా ప్రభుత్వం క్రియేటింగ్ ఎ టెక్నాలజీ ఇన్నొవేషన్ ఎకో సిస్టమ్ అనే అంశంపై ఒక బ్రేక్ అవుట్ సెషన్‌ను నిర్వహిస్తోంది. 2020-21 సంవత్సరానికి సంబంధించి కేంద్ర, రాష్ట్ర, జిల్లా స్థాయి లో ఈ గవర్నెన్సుఅవార్డులు పొందినవారు ఈ రెండు సెషన్ లలో తమకు అవార్డు లభించేలా చేసిన కార్యకలాపాలు,చొరవపై ప్రదర్శన ఇవ్వనున్నారు.

ఈ సదస్సు దేశవ్యాప్తంగా ఈ గవర్నెన్స్ కార్యకలాపాలను మరింత ముందుకు వేగంగా తీసుకువెళ్లేందుకు వీలు కల్పిస్తుంది. అలాగే సివిల్ సర్వెంట్లు, పరిశ్రమ వర్గాలు, ఈ గవర్నెన్సుకు సంబంధించి ఎండ్ టు ఎండ్ సర్వీస్ డెలివరీ ని మెరుగుపరిచేందుకు వారు విజయవంతంగా చేపట్టిన చర్యలు తెలియజేస్తున్నారు. 28 రాష్ట్రాలు, 9 కేంద్ర పాలితప్రాంతాలనుంచి, విద్యాసంస్థలు, పరిశోధన సంస్థలు, ఐటి పరిశ్రమ వర్గాలు ఈ సదస్సులో వర్చువల్ విధానంలో పాల్గొననున్నారు. ఈ జాతీయ సదస్సుకు వ్యక్తిగతంగా హాజరవుతున్నవారు అన్ని కోవిడ్ ప్రోటోకాల్స్‌ను పాటిస్తారు. ఈ సదస్సు సందర్భంగా ఈ గవర్నెన్సులో భారత దేశం సాధించిన విజయాలను ప్రదర్శించే ఎగ్జిబిషన్ ను కూడా ఏర్పాటు చేస్తున్నారు.

దీనితోపాటు వాల్ ఆఫ్ ఫేమ్ , ఫోటో ఎగ్జిబిషన్‌ను గత ఏడాది అవార్డు విజేతల పై ఏర్పాటు చేయనున్నారు.

భారత ప్రభుత్వంనుంచి పాల్గొంటున్న కార్యదర్శులలో పాలనా సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల విభాగం కార్యదర్శి శ్రీ వి.శ్రీనివాస్, ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ అజయ్ ప్రకాష్ సాహ్ని, తెలంగాణా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ సోమేష్ కుమార్‌లు కూడా ఈ సదస్సులో ప్రసంగిస్తారు. పాలనా సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల విభాగం సంయుక్త కార్యదర్శి శ్రీ ఎన్.బి.ఎస్ రాజ్‌పుత్ వందన సమర్పణ చేస్తారు.

# ప్రభుత్వ ఆసుపత్రులు పేదలకు చిరునామాగా మారాలి..!

**-15 నుండి 18 సంవత్సరాల లోపు పిల్లలకు 3 రోజుల్లోగా వ్యాక్సినేషన్ పూర్తి చేయాలి.**

**-60 సంవత్సరాలు దాటిన వారికి బూస్టర్ డోస్ వేయడానికి ప్రణాళిక సిద్ధం చేయాలి.**

**-టీ దయాగ్నస్టిక్ హబ్ లో అందిస్తున్న ఉచిత పరీక్షల గురించి ప్రజలకు తెలియాలి.**

**-డాక్టర్ వారీగా వర్క్ పర్ఫామెన్స్ షీట్ తయారు చేయాలి.**

**-ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరగాలి.**

**-జిల్లాను ఆరోగ్య జిల్లాగా మోడల్ గా తయారు చేయాలి.**

**-డాక్టర్లు ఏఎన్ఎంలు సమయపాలన విధిగా పాటించాలి.**

**-జిల్లా కలెక్టర్ హనుమంతరావు..!**

సంగారెడ్డి, జనవరి 6 (నేటినిజం ప్రతినిధి) ప్రభుత్వ ఆస్పత్రులు పేదలకు చిరునామాగా మారేలా వైద్య ఆరోగ్య సిబ్బంది సేవలందించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు.

మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్యారోగ్యశాఖ అధికారులు, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్, డి ఐ ఓ, వెల్నెస్ సెంటర్ ఇంచార్జి, తదితరులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఒమిక్రాన్ వ్యాప్తి పెరుగుతున్న నేపద్యంలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టి 15 నుండి 18 సంవత్సరాల లోపుపిల్లలందరికీ మూడు రోజుల లోగా టీకా వేయడం లక్ష్యంగా పనిచేయాలన్నారు. మన పిల్లలను మనవే కాపాడుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ కళాశాలల్లో సంబంధిత ఏజ్ గ్రూప్ పిల్లల వివరాలు సేకరించి వెంటనే వ్యాక్సిన్ ఇవ్వాలని సూచించారు. మున్సిపాలిటీలలో మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, కమిషనర్ కోఆర్డినేషన్ తో వార్డ్ వారీగా సంబంధిత ఏజ్ గ్రూపు పిల్లల వివరాలు సేకరించి టీకా ఇవ్వాలన్నారు. అదేవిధంగా గ్రామ పంచాయతీలలో గ్రామం వారిగా సర్పంచ్ ,పంచాయతీ సెక్రెటరీ 15 నుండి 18 సంవత్సరాల లోపు పిల్లలను గుర్తించి టీకాలు వేయించడం లో సహకరించాలన్నారు.

జిల్లాలోని టి దయాగ్నస్టిక్ హబ్ లో 56 రకాల పరీక్షలు ఉచితంగా చేస్తున్నట్లు ప్రజలకు తెలియాలని, టెస్టుల విషయమై విస్తృత ప్రచారం జరగాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని రకాల ఎక్విప్మెంట్స్, వైద్యులు, సదుపాయాలు ఉన్నాయని ప్రజలకు నమ్మకం కలిగేలా వైద్య సేవలు అందించాలన్నారు. పేదలు ప్రైవేట్ ల్యాబ్ ల వద్దకు వెళ్లి ఆర్థికంగా నష్టపో వద్దన్నారు.

జిల్లాలో శాంపిల్ కలెక్షన్స్ కోసం 8 వాహనాలు తిరుగుతున్నాయని తెలిపారు.



వాటి సేవలను వినియోగించుకునేలా ప్రజలను చైతన్యపరచాలన్నారు. ఈ నెల 10వ తేదీన 60 సంవత్సరాలు దాటిన వారికి బూస్టర్ డోస్ వేయడానికి ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు.

ఆస్పత్రులలో ఒక్క వైద్యుడి పోస్టు ఖాళీగా లేదని తెలిపారు. డాక్టర్ వారిగా వర్క్ వర్ఫామెన్స్ షీట్ తయారు చేయాలన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలోనే ప్రసవాలు జరగాలని, ప్రసవాల సంఖ్య మరింతగా పెరగాలన్నారు. సాధారణ ప్రసవాలకు జిల్లాకు మంచి పేరు ఉందని, దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత డాక్టర్లపై ఉందన్నారు. కోట్ల రూపాయల ఎక్విప్మెంట్ ప్రభుత్వ ఆస్పత్రులలో ఉందని వాటిని వినియోగించాలన్నారు.

డాక్టర్లు, ఏఎన్ఎంలు సమయపాలన విధిగా పాటించాలన్నారు. స్కైపు సిస్టం ను తిరిగి ప్రారంభించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

వెల్ నెస్ సెంటర్ పనితీరు మెరుగుపడాలని, ఫిర్యాదులు లేకుండా వైద్య సేవలు,మందులు అందించాలని సంబంధితులకు సూచించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజర్షి షా, వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గాయత్రి దేవి, డి సి హెచ్ ఎస్ డాక్టర్ సంగారెడ్డి, డాక్టర్ శశాంక్, ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ లు, తార కళాశాల ప్రిన్సిపాల్, డి ఐ ఓ గోవింద్ రామ్, వెల్ నెస్ సెంటర్ ఇన్ ఛార్జీ , డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# చెట్ల కిందే చదువులు.. పర్యవేక్షించని అధికారులు

కొత్తగూడ,జనవరి 6: ప్రతీ విద్యాసంవత్సరం ప్రారంభంలో బడి బాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వం అట్టహాసంగా విద్యార్థులను బడిలోకి ఆహ్వానిస్తోంది. పాఠశాల బయటినుండి చూడడానికి పచ్చని చెట్ల మధ్యన ఆహ్లాదకరమైన వాతావరణంలో కనబడుతుంది. ఎన్ని సమస్యలు ఉన్నా, కరోనా తర్వాత ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. బడి బాట కార్యక్రమం ద్వారా పాఠశాలలో చేరిన విద్యార్థులు తీరా వచ్చాక చూస్తే గదుల కొరత కనబడుతున్నది. ఓవైపు ప్రభుత్వ బడులు దివాళా తీస్తుంటే మరోవైపు కార్పొరేట్ స్కూళ్ల స్వర్గాన్ని తలపిస్తున్నాయి. 2017-2018 విద్యాసంవత్సరంలో ఈ పాఠశాలలో చదివిన విద్యార్థి రాజబోయిన శివకుమార్ సుమతి శతకంలోని వంద పద్యాలనూ 4 నిమిషాల 30 సెకండ్లలో చదివి గిన్నిస్ రికార్డ్ సృష్టించాడు. అలాంటి పాఠశాల నేడు శిధిలావస్థలో దర్శనమిస్తోంది.

కొత్తగూడ మండలంలోని వేలుబెల్లి గ్రామంలో గల ప్రాథమికోన్నత పాఠశాలలో శిధిలావస్థలో కనబడుతుంది. ఈ పాఠశాలలో తెలుగు మాధ్యమం 1వ తరగతి నుంచి 7వ తరగతి వరకు, ఆంగ్ల మాధ్యమం 1వ తరగతి నుంచి 6వ తరగతి వరకు తరగతులు నడుస్తున్నాయి. ఈ పాఠశాలలో మొత్తం కలిపి 102 మంది విద్యార్థులకు ఏడుగురు ఉపాధ్యాయులు ఉన్నారు. ఉన్న ఒక్క తరగతి గదిలోనే ఆఫీస్, స్టాఫ్ రూం, క్లాస్ రూంగా ఉన్నాయి. గదులు సరిపోక ప్రక్కనే ఉన్న అంగన్వాడీ కేంద్రం వారి మంచితనంతో తరగతి గదుల సర్దుబాటు ఉపయోగిస్తున్నారు. మిగిలిన విద్యార్థులంత చెట్ల కింద విద్యను అభ్యసించడం జరుగుతుంది. వర్షాకాలం వచ్చేందంటే తప్పనిసరి పరిస్థితుల్లో ఒకే గదిలో ఒకటి నుంచి ఏడో తరగతి వరకు పిల్లలందరూ కూర్చోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇదిఇలావుంటే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన మధ్యాన్నభోజనంను వడ్డించే గదులు లేక వర్కర్లు ఇబ్బంది పడుతున్నారు. వర్షకాలంలో వంటలు చేస్తున్న క్రమంలో స్లాబ్ నుండి పెచ్చులు ఊడిపడడంతో వర్కర్లు శిధిలావస్థలో గదుల్లోకి వెళ్లడం మేనేశారు. వంటలకోసం ఒక చిన్న డేరాను ఏర్పరచుకొని వంటలు వండడంవల్ల పొగ బయటకు పోకుండా శ్వాసకోశ వ్యాధులు వస్తున్నాయని వాపోతున్నారు.

పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎక్కువ ఉన్నప్పటికీ సరిపోను గదులు లేవు పాఠశాల విద్యా కమిటి చైర్మన్ అల్లడి రాజు అన్నారు. తెలుగు, ఇంగ్లీష్ మాధ్యమాలు ఏడు తరగతులు నడుస్తున్నాయి. ఉపాధ్యాయులు అందరు మంచి విద్యను అందిస్తున్నారు. గదులు లేక చెట్ల కిందనే పాఠాలు బోధిస్తున్నారు. మంచి నీటిని భద్రపరచడానికి ఎలాంటి సౌకర్యాలు లేవు. ప్రభుత్వం నూతన గదులు ఏర్పాటు చేసి పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

# గుల్లకోటలో రైతుబంధు సంబరాలు



కరీంనగర్ జనవరి 6 (నేటినిజం ప్రతినిధి): జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం వెల్గటూర్ మండలం గుల్లకోట పేట గ్రామంలో రైతుబంధు ఉత్సవాల్లో భాగంగా గురువారం వరి నారుతో రైతుబంధు అని రాసి, ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కొప్పుల ఈశ్వర్, తెలంగాణ ప్రభుత్వం పై ఉన్న అభిమానాన్ని చాటుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూనమల్ల లక్ష్మి లిగయ్య, జెడ్పీటీసీ సుధారాణి రామస్వామి, రైతు బంధు సమితి వెల్గటూర్ మండల కో-ఆర్డినేటర్ చుక్క శంకర్ రావు, పొన్నం స్వరూప తిరుపతి, మండల పార్టీ అధ్యక్షుడు సింహాచలం జగన్, తెరాస యూత్ ప్రధాన కార్యదర్శి రాజు, తెరాస నాయకులు, పడిదం వెంకటేష్, చుంచు మల్లేశం, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఇటలీ నుంచి వచ్చిన 125మంది ప్రయాణికులకు 'కరోనా'



న్యూఢిల్లీ, జనవరి 6:అమృత్ సర్ లో ఇటలీ నుంచి వచ్చిన చార్టర్డ్ ఫ్లైట్ లో 125మంది ప్రయాణికులకు పాజిటీవ్ గా నిర్ధారణ అయింది. మిలన్ నుండి మధ్యాహ్నం 1.30గంటలకు అమృత్ సర్ కు వచ్చిన చార్టర్డ్ విమానంలో 19మంది పిల్లలతో సహ 179మంది ప్రయాణికులు ఉన్నారు. కాగా విమానం టిబిలిసి (జార్జియా)వద్ద సాంకేతికంగా నిలిచిపోయింది. దీనిని పోర్చుగీస్ కంపెనీ యూరో అట్లాంటిక్ ఎయిర్ వేస్ నిర్వహిస్తుంది. ఒమిక్రాన్ ఎక్కువ ప్రమాదం ఉన్న దేశాలలో ఇటలీ కూడా ఒకటి. దాంతో అందరికీ కరోనా పరీక్షలు నిర్వహించారు. 125 మందికి కరోనా నిర్ధారణ అయింది. దీంతో వీరందరినీ ఐసొలేషన్ లో ఉంచారు.

ఇదే సమయంలో వీరందరి శాంపిల్స్ ని జీనోమ్ సీక్వెన్సింగ్ కు పంపించారు. వీరిలో ఒమిక్రాన్ బాధితులు ఎంతమంది ఉన్నారనే విషయం జీనోమ్ సీక్వెన్సింగ్ లో తేలనుంది. రిస్క్, రిస్క్ ఎట్ దేశాల నుంచి వస్తున్న ప్రయాణికులకు విమానాశ్రయాల్లో కోవిడ్ పరీక్షలను నిర్వహిస్తున్నారు. ..కోవిడ్ పాజిటివ్‌గా ఉన్న ప్రయాణికులను ఇన్‌స్టిట్యూషనల్ క్వారంటైన్‌కు పంపుతారు. దేశంలో కరోనా కేసులు మళ్లీ అమాంతం పెరుగుతున్నాయి. దీంతో పాటు ఒమిక్రాన్ వేరియంట్ కూడా బెంబేలెత్తిస్తోంది. దేశంలో థర్డ్ వేవ్ ప్రారంభమయిందని కేంద్ర ఆరోగ్యశాఖ కూడా ప్రకటించింది.

# మున్సిపల్ కమిషనర్‌గా రమేష్ బాధ్యతల స్వీకరణ



అమరావతి, జనవరి 6:శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం పురపాలక సంఘం నూతన కమిషనర్ గా నల్లి రమేష్ బాధ్యతలు చేపట్టారు. రాజాం మున్సిపల్ కమిషనర్ పనిచేసిన ఆయన ఇక్కడికి బదిలీపై వచ్చారు. గతంలో ఇదే మున్సిపాలిటీలో పనిచేశారు. విధుల్లో చేరిన నూతన కమిషనర్ ను కార్యాలయం సిబ్బంది, అధికారులు స్వాగతం పలికారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. తనకు పూర్తి సహకారం అందించాలని కోరారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ పిలక రాజలక్ష్మిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె శుభాభినందనలు తెలుపుతూ పురాభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేయాలని చెప్పారు.

# కుప్పంని వీడే ప్రసక్తే లేదు - చంద్రబాబునాయుడు




అమరావతి, జనవరి 6:తాను కుప్పం నియోజకవర్గాన్ని వదిలిపెడుతున్నానని దుష్ప్రచారం చేస్తున్నారని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. తాను ఎప్పటికీ కుప్పం నియోజకవర్గాన్ని వీడే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. నేతలు మారినా కార్యకర్తలు మాత్రం పార్టీ వెన్నంటే ఉన్నారని చంద్రబాబు కొనియాడారు. అధికార పార్టీ ఇబ్బందిపెడితే 20 రెట్లు ఎక్కువగా ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరించారు. కార్యకర్త ఒంటిపై పడే దెబ్బను నాకు తగిలిన దెబ్బగానే భావిస్తా అని అన్నారు. ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు కుప్పం పర్యటనకి వచ్చానని చంద్రబాబునాయుడు వెల్లడించారు. కుప్పంలో చంద్రబాబు పర్యటించారు. దాంతో ఆయనకి పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గంలో మూడు రోజులు ఉంటానని తెలిపారు. కాగా ఆయన దేవరాజుపురంలో రోడ్ షోలో పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలులో దేశానికే ఆదర్శం తెలంగాణ రాష్ట్రం

## -సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కుల అందజేత





రాజన్న సిరిసిల్ల, జనవరి 6(నేటినిజం ప్రతినిధి):వేములవాడ పట్టణానికి చెందిన13 మంది నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన దాదాపు 3లక్షల 60వేల రూపాయల చెక్కులను తెరాస పట్టణ అధ్యక్షుడు పుల్కం రాజు ఆధ్వర్యంలో లబ్దిదారులకు మున్సిపల్ చైర్మన్ రామతీర్థంమాధవి ,పట్టణ అధ్యక్షుడు పుల్కం రాజు,కౌన్సిలర్లు సిరిగి రి చందు అందజేశారు .ఈ సందర్భంగా వారుమాట్లాడుతూఅన్ని వర్గాల అభివృద్ధికి తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ పనిచేస్తున్నారని ఆయన అన్నారు నిరుపేదలకు కార్పోరేట్ హాస్పిటల్లో చికిత్స చేసుకున్న డబ్బు సీఎం రిలీఫ్ ఫండ్ అందిస్తున్నారని ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగు నింపేందుకు ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ సందర్భంగా ఈ చెక్కులు మంజూరికి కృషి చేసిన ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు కి లబ్దిదారుల కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్ మెంబెర్లు బబూన్ , మల్లేశం , నాయకులు రామతీర్థం రాజు , మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఫీర్ మహమ్మద్ ,పొలాస నరేందర్, సలీం , జడల శ్రీనివాస్ ,బాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాక్సిన్ వేసుకోవాలి

## -ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రమోద్ కుమార్



రాజన్న సిరిసిల్ల, జనవరి 6(నేటినిజం ప్రతినిధి):15నుండి 18 సంవత్సరాల లోపు ప్రతి ఒక్కరు కోవిడ్ వ్యాక్సిన్ టీకా వేసుకోవాలని వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రమోద్ కుమార్ అన్నారు .గురువారం ప్రభుత్వ ఆస్పత్రి ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల విద్యార్థి విద్యార్థులకు కరోనా వ్యాక్సిన్ టీకాలు వేశారు ఈ ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కొవిడ్ వ్యాక్సిన్ టీకా కరొనావైరస్ పై పోరాటం చేసి వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది అని అన్నారు కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అంజయ్య డాక్టర్ ప్రభాకర్ , ఆఫీస్ ఇన్ చార్జ్ ఉడు తల రాము, ఆరోగ్య శాఖ సిబ్బంది కళాశాల అధ్యాపక అధ్యాపకేతర, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# చిల్కా సరస్సుకు విదేశీ అతిథులు.. తరలి వచ్చిన పక్షులతో కళకళ..

న్యూఢిల్లీ, జనవరి 6:ఆసియాలోనే అతిపెద్ద ఉప్పు నీటి సరస్సు అయిన చిల్కాకు ప్రతీ సంవత్సరం విదేశాల నుంచి లక్షల సంఖ్యలో పక్షులు తరలివస్తాయి. ఈ సంవత్సరం దాదాపు 11 లక్షల పక్షులు వచ్చినట్లు అధికారులు అంచనా వేశారు. ఇండియాలో సముద్ర తీరం వెంట ఉన్న లోతులేని అతిపెద్ద మడుగుగా దీనికి ఓ ప్రత్యేకత ఉంది.పూరి, గంజామ్, ఖోర్దా జిల్లాల్లో విస్తరించివున్న ఈ సరస్సు దాదాపు 1,100 చదరపు కిలోమీటర్లలో ఉంది. గతేడాది 190 జాతులకు చెందిన 11.40 లక్షల పక్షులు రాగా? ఈసారి 183 జాతులకు చెందిన 10,74,173 పక్షులు వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు.

ప్రతీ సంవత్సరం ఈ సరస్సుకు విదేశీ పక్షులు తరలివస్తుంటే? ఒడిశా ప్రభుత్వం కూడా వాటి ఆవాసానికి ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా సరస్సును పరిశుభ్రంగా ఉంచుతోంది. ఈసారి వచ్చిన పక్షుల్లో ఇదివరకు రాని మంగోలియా గుల్ అనే పక్షులు కూడా వచ్చాయి అని సరస్సు అభివృద్ధి సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ సుశాంత నందా తెలిపారు. ఈ టైమ్ లో ఈ ప్రదేశం ఒక్క టూరిస్ట్ ప్లేస్ గా మారుతుంది. ఇక్కడకు వలస వచ్చిన పక్షుల్ని చూసేందుకు, తమ కెమెరాల్లో ఆ అరుదైన దృశ్యాల్ని క్లిక్ మనిపించేందుకు పెద్ద సంఖ్యలో ఫొటోగ్రాఫర్లు, టూరిస్టులూ చిల్కాకు వెస్తుంటారు.

ఈసారి వచ్చిన వాటిలో ప్రత్యేక తోక గల బాతులు, ఉత్తర పిన్ టైల్, గాడ్వాల్, యురేసియా విజియన్ పక్షులు లక్షకు పైగా ఉన్నాయని తెలిసింది. ఐతే.. షోవెలెర్, టఫ్టెడ్ డక్, రెడ్ చెస్ట్ పోచర్డ్ జాతుల పక్షులు ఈసారి కొద్దిగా తక్కువ ఉన్నాయి. నార్తరన్ కూట్, కామన్ పోచర్డ్ పక్షులు మాత్రం ఈసారి ఎక్కువ సంఖ్యలో ఉన్నాయని అధికారులు చెబుతున్నారు.

ఇక్కడికే అంతలా ఎందుకు వస్తున్నాయి..?

ఈ సరస్సులో భారీ సంఖ్యలో రకరకాల చేపలుంటాయి. ఈ చేపలపై ఆధారపడి? సరస్సు చుట్టుపక్కల 132 గ్రామాల ప్రజలు జీవిస్తున్నారు. అంతలా చేపలు దొరుకుతాయి కాబట్టి విదేశీ పక్షులు ఇక్కడికి వస్తాయి. పైగా ఈ సమయంలో అక్కడి వాతావరణం ఈ పక్షులకు అనుకూలంగా ఉంటుంది. అక్కడే గూళ్లు కట్టుకొని గుడ్లు పెట్టి సంతానాన్ని అభివృద్ధి చేస్తాయి. అందుకే వేల కిలోమీటర్లు ఎగిరి మరీ ఇక్కడికి వస్తుంటాయి..

# పైలోరీ బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ నివారణలో క్రాన్‌బెర్రీస్ ప్రయోజనాలు



న్యూఢిల్లీ, జనవరి 6: పైలోరీ బాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్‌ను నివారించడంలో క్రాన్‌బెర్రీ జ్యూస్ యొక్క ప్రయోజనాలపై అవగాహన కల్పించడం మరియు క్లిష్టమైన అంతర్దృష్టులను పంచుకోవడం ప్రేగు ఆరోగ్యాన్ని బలోపేతం చేయడం కోసం,యూ క్రాన్‌బెర్రీ మార్కెటింగ్ కమిటీ యొక్క భారతదేశ కార్యాలయం ఏడు భారతీయ నగరాల్లోని ప్రముఖ గట్ నిపుణులు, గ్యాస్ట్రో ఎంటరాలజిస్టులు ఎండోక్రినాలజిస్టలతో అంతర్దృష్టి మరియు ఇంటరాక్టివ్ సెషన్‌లను నిర్వహించింది. సెషన్లను ప్రారంభిస్తూ, డాక్టర్ జిగ్నేష్ గాంధీ (ముంబయిలోని ఫోర్టిస్ హాస్పిటల్స్ జనరల్ లాపరోస్కోపిక్ సర్జరీ విభాగంలో సీనియర్ కన్సల్టెంట్) ప్రసంగించారు. డా. అమీ బి. హోవెల్, (ఖ్యప్త.ఆ. అసోసియేట్ రీసెర్చ్ సైంటిస్ట్ మారుచీ సెంటర్ ఫర్ బ్లూబెర్రీ క్రాన్‌బెర్రీ రీసెర్చ్ రట్జర్స్ యూనివర్సిటీ, సుమిత్ సరన్, యూ క్రాన్‌బెర్రీ మార్కెటింగ్ కమిటీ - భారతదేశ ప్రతినిధిసెషన్‌లో వర్చువల్ గా చేరారు. సెషన్‌ను ప్రతి ఏడు నగరాల్లోని స్థానిక సీనియర్ డాక్టర్ మోడరేట్ చేశారు. ఊ. పైలోరీ బాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్‌ను నివారించడంలో క్రాన్‌బెర్రీస్ యొక్క కీలక ఫలితాలపై చర్చిస్తూ, డాక్టర్ జిగ్నేష్ గాంధీ (సీనియర్ కన్సల్టెంట్, జనరల్ లాపరోస్కోపిక్ సర్జరీ డిపార్ట్మెంట్, ఫోర్టిస్ హాస్పిటల్స్, ముంబయి) ఇలా వ్యాఖ్యానించారు,ఊ. పైలోరీ బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ భారతదేశ ప్రజల ఆరోగ్యానికి మరియు దాని ఆరోగ్య ఆర్థిక వ్యవస్థకు ముప్పుగా పరిణమిస్తుంది. ఈ బాక్టీరియం గట్ డైస్బియోసిస్‌కు దారి తీస్తుంది, ఇది కడుపు లైనింగ్ యొక్క రక్షిత పొరను అడ్డుకుంటుంది, దీని వలన క్లినికల్ సమస్యల స్పెక్ట్రం ఏర్పడుతుంది. నిత్యం ఉండే ఎసిడిటీ సమస్యను క్రమమైన పర్యవేక్షణలో ఉంచుకోకపోతే దీర్ఘకాలంలో కడుపు క్యాన్సర్ వంటి తీవ్రమైన సమస్య వరకుఈ బాక్టీరియాదారి తీస్తుంది. మన భారతీయ జనాభాలో దాదాపు 60% మంది పైలోరీ బాక్టీరియా బారిన పడ్డారు, ఇందులో దాదాపు 3% మంది యాక్టివ్ అల్సర్ వ్యాధిని కలిగి ఉంటారు,

# రైతు బాంధవుడు సీఎం 'కేసీఆర్' - మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి



నిర్మల్, జనవరి 6: రాష్ట్రంలో రైతు బంధు పథకాన్ని ప్రవేశపెట్టి సీఎం కేసీఆర్, ప్రతీ రైతుకు బంధువు అయ్యారని అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. లక్ష్మణచాంద మండల కేంద్రంలోని రైతు వేదికలో, రైతు సమన్వయ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు బంధు వారోత్సవాల్లో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి పాల్గొన్నారు. కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

విద్యార్థినిలు, మహిళలు , తెలంగాణ రైతు బంధు, కేసీఆర్ ముగ్గులను వేసారు. ముగ్గులను ఆసక్తిగా తిలకించిన మంత్రి విద్యార్థులను అభినందించారు.

ముగ్గుల పోటీలు, వ్యాస రచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందించారు. రైతన్నలు, కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతు సంక్షేమ పథకాలపై విద్యార్థుల ప్రసంగాలు విని, చప్పట్లతో వారిని అభినందించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కేసీఆర్ సారథ్యంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. రైతుల కోసం రైతు భీమా, రైతు బంధు పథకాలను ప్రవేశపెట్టామని తెలిపారు. గతంలో వ్యవసాయం దండగా అంటే, స్వరాష్ట్రంలో వ్యవసాయాన్ని పండుగలా మర్చారన్నారు. రైతు బంధు పథకం ద్వారా రెండు పంటలకు పెట్టుబడి సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పుల బాధతో రైతులు ఆత్మహత్యలు చేసుకునే వారు, కానీ తెలంగాణ రాష్ట్రంలో అన్నదాతల కష్టాలు తీరాయన్నారు.

# భారతదేశ యువతకు నైపుణ్యం కల్పించి ప్రపంచ మార్కెట్‌లో వారిని ఉద్యోగానికి సిద్ధం చేస్తున్నాము: శ్రీ అనురాగ్ ఠాకూర్





న్యూఢిల్లీ, జనవరి 6:కేంద్ర యువజన వ్యవహారాలు , క్రీడల శాఖ మంత్రి శ్రీ అనురాగ్ ఠాకూర్ ఈ రోజు ఎన్ వైకెఎస్ యూత్ వాలంటీర్ల ఆన్ లైన్ శిక్షణ పైలట్ ను ప్రారంభించారు. యువజన వ్యవహారాల శాఖ కార్యదర్శి శ్రీ ఉషా శర్మ, సామర్థ్య నిర్మాణ కమిషన్ మెంబర్ అడ్మిన్ శ్రీ ప్రవీణ్ పర్దేశి, యువజన వ్యవహారాల శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ నితేష్ కుమార్ మిశ్రా, మంత్రిత్వ శాఖ ఇతర అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఐక్యరాజ్యసమితి ఇనిస్టిట్యూట్ ఫర్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ (యునిటార్), ఐక్యరాజ్యసమితి బాలల నిధి (యుని సెఫ్), నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ (ఎన్ వైకెఎస్) , భారత ప్రభుత్వ సామర్థ్య నిర్మాణ కమిషన్ యొక్క మొత్తం సమన్వయం తో భాగస్వామ్యంతో యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ (ఎంఒవైఎఎస్) ఈ శిక్షణను నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా శ్రీ అనురాగ్ ఠాకూర్ మాట్లాడుతూ, "మోదీ ప్రభుత్వం భారత దేశ యువత కు నైపుణ్యం కల్పించి వారిని

ప్రపంచ మార్కెట్ అవసరాల కనుగుణంగా ఉద్యోగాలకు సిద్ధం చేస్తోందని చెప్పారు. ప్రపంచ సరఫరా గొలుసు, సేవల రంగం , మొత్తంగా ఆర్థిక వ్యవస్థ యువ, విద్యావంతులు, నైపుణ్యం కలిగిన మానవ శక్తిని నియమించుకునే అపారమైన సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని, ఈ డిమాండ్ ను తీర్చడానికి భారతదేశం నైపుణ్యం కలిగిన భారీ మానవనరుల ను అభివృద్ధి చేస్తోందని ఆయన తెలిపారు.

అంతే గాక స్టార్టప్ లను పెంచే , యువతలో వ్యవస్థాపక స్ఫూర్తిని ప్రోత్సహించే బలమైన పర్యావరణ వ్యవస్థను కూడా భారత్ నిర్మించిందని తెలిపారు.

శ్రీ ఠాకూర్ మాట్లాడుతూ, "భారతదేశ ప్రస్తుత యువ జనాభా సుమారు 230 మిలియన్లు. ఈ పరిమాణం యొక్క డెమోగ్రాఫిక్ డివిడెండ్ దేశాన్ని ఉద్ధరించడానికి ఇంకా అందరికీ జీవన ప్రమాణాలను పెంచే సామర్థ్యాన్ని కలిగి ఉంది. యువత దేశ సామాజిక ,ఆర్థిక పురోగతిని ముందుకు నడిపించడానికి అపరిమితమైన సామర్థ్యాన్ని కలిగి ఉన్నారు. 21వ శతాబ్దంలో భారతదేశం చాలా ముఖ్యమైన పాత్ర ను పోషించాల్సి ఉంది, తద్వారా ప్రపంచం మొత్తం మన వైపే చూస్తోంది , యువత దీనిలో కీలక పాత్ర పోషించగలదు" అని అన్నారు.

యువ వాలంటీర్లు విలువైన సేవలను అందించారని, కోవిడ్ మహమ్మారి సమయంలో వీరోచిత చర్యలను ప్రదర్శించారని కేంద్ర మంత్రి అన్నారు.

ఈశిక్షణ కార్యక్రమం వాలంటీర్లుగా వారి నైపుణ్యాల అభివృద్ధికి తోడ్పడుతుందని వారు దేశానికి అత్యంత నిబద్ధత తో సేవ చేయ డానికి వీలు కల్పిస్తుందని ఆయన అన్నారు.

ఇది మాత్రమే కాకుండా, వ్యక్తులుగా అభివృద్ధి చెందడానికి , రేపటి హీరోలుగా మారడానికి ఒక ప్రయాణాన్ని ప్రారంభించడానికి ఇది వారికి సహాయపడుతుందని మంత్రి తెలిపారు.

ప్రధాన మంత్రి అనేక సందర్భాల్లో పునరుద్ఘాటించినట్టు యువత తమ బాధ్యతల పట్ల స్పృహతో ఉండాలని, భారత స్వాతంత్ర్యం 75 సంవత్సరాలను పురస్కరించుకుని ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కు నివాళిగా దేశ నిర్మాణానికి తోడ్ప డాలని శ్రీ అనురాగ్ ఠాకూర్ అన్నారు.

యునిటార్ , మంత్రిత్వ శాఖ భాగస్వామ్యం శిక్షణ లో పాల్గొనే యువత వ్యక్తిత్వ అభివృద్ధి , జీవనోపాధిపై శాశ్వత ప్రభావాన్ని

చూపుతుందని, అదే సమయంలో దేశ నిర్మాణం ,శ్రేయస్సును పెంపొందిస్తుందని శ్రీ ఠాకూర్ అన్నారు. భార త దేశ యువ త కు సాధికారత కల్పించడం, ఒకే విధమైన, ప్రేరేపిత వ్యక్తుల నెట్ వర్క్ ను రూపొందించ డం ఒక కీలక మైన అడుగు అని పేర్కొన్నారు.

భారత దేశ భవిష్య త్తు దాని యువతే అని, వారిపై మనం పెట్టుబడులు పెట్టాలని కేంద్ర మంత్రి అన్నారు. పైలట్ శిక్షణలోని కంటెంట్ ను జాగ్రత్తగా ఎంపిక చేసినట్లు, వర్చువల్ రియాలిటీ వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మోహరించనున్నట్లు శ్రీ అనురాగ్ ఠాకూర్ తెలిపారు. పైలట్ లో భాగంగా ఉన్న 100 మంది వాలంటీర్లు త్వరలో ఒక మిలియన్ యువతకు శిక్షణ ఇవ్వడానికి పునాది వేయనున్నారని చెప్పారు.

శ్రీ ఠాకూర్ ఇంకా మాట్లాడుతూ, బలమైన విమర్శనాత్మక ఆలోచనా సామర్థ్యాలు, వ్యక్తిగత నైపుణ్యాలు ,నాయకత్వ సామర్థ్యాలు సమూహ పరిస్థితులలో వ్యక్తిగత పురోగతి ,విజయంలో ముందంజలో ఉంటాయని, ఈ నైపుణ్యాలను పెంపొందించడంపై శిక్షణ దృష్టి సారిస్తుందని చెప్పారు.

యువజన వ్యవహారాల శాఖ కార్యదర్శి ఎం.ఎం.టి. ఉషా శర్మ మాట్లాడుతూ, 12-15 రోజుల ముఖాముఖి , ఆన్ లైన్ ద్వారా శిక్షణ ఇస్తారని తెలియజేశారు; ఇంటరాక్టివ్, సృజనాత్మక టూల్స్ , కంటెంట్ తో భారతదేశంలోని యువత విస్తృత శ్రేణి నేపథ్యాలు , నైపుణ్యాలకు అనుగుణంగా శిక్షణ ఉంటుందని చెప్పారు. శిక్షణ ప్రారంభం లో ఇంగ్లీష్ , హిందీలో అందుబాటులోఉంటుంది. తరువాత ప్రాంతీయ భాషల్లో శిక్షణ కొనసాగుతుంది.

# ఆరుగురు గంజాయి స్మగ్లర్లపై పీడీయాక్ట్



వరంగల్,జనవరి 6: గంజాయి ఫ్రీ పోలీస్ కమిషనరేట్ గా మార్చేందుకు వరంగల్ పోలీస్ బాస్ డా.తరుణ్ జోషి వడివడిగా అడుగులు వేస్తున్నారు. గంజాయి అమ్మకాలను కట్టడి చేయడంతో పాటు, గంజాయి నిల్వలను అక్రమ రవాణా చేస్తున్న స్మగ్లర్ల భరతం పట్టేందుకు పకడ్బందీ చర్యలు చేపడుతున్నారు. అందులో భాగంగానే వరంగల్ పోలీస్ కమిషరేట్ పరిధిలో గంజాయి స్మగ్లింగ్ కు పాల్పడిన ఆరుగురు గంజాయి స్మగ్లర్లపై వరంగల్ పోలీస్ కమిషనర్ డా.తరుణ్ జోషి పీడీ యాక్ట్ ఉత్తర్వులను జారీచేశారు.

వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో గంజాయి స్మగ్లింగ్ కు పాల్పడుతున్న కొత్తగూడెంకు చెందిన బిత్ర నరేష్, తుమ్మల క్రాంతికుమార్, తుమ్మల నాగరాజు, గడిదేశి మనోజ్, మారంపూడి శ్రీను, గులోత్ సోమ్లాలపై వరంగల్ పోలీస్ కమిషనర్ జారీచేసిన పీడీ యాక్ట్ ఉత్తర్వులను నర్సంపేట రూరల్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ సూర్య ప్రసాద్ పీడీ యాక్ట్ ఉత్తర్వులను హైదరాబాద్ లోని చర్లపల్లి కారాగారంలో జైలర్ సమక్షంలో నిందితులకు అందజేశారు. పీడీ యాక్ట్ ఉత్తర్వులు అందుకున్న నిందితులు గత సంవత్సరం సెప్టెంబర్ 23వ తేదీన ఆంధ్రప్రదేశ్ నుండి సుమారు 5 లక్షల విలువైన 56 కిలోల గంజాయిని రెండు ఆటోల్లో తరలిస్తుండగా ఖానాపూర్ మండల కేంద్రం శివారు ప్రాంతంలో వాహన తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులకు నిందితులు చిక్కడంతో వారి నుండి పోలీసులు గంజాయితో పాటు గంజాయిని తరలిస్తున్న రెండు ఆటోలను పోలీసులు స్వాధీనం చేసుకోని నిందితులను జైలుకు తరలించారు. యువతను మత్తు బానిసలుగా మార్చి, వారి భవిష్యత్తుపై దుష్ప్రభావానికి గురిచేస్తున్న గంజాయి వంటి మత్తు మందు పదార్థాల అమ్మకాలకు పాల్పడేవారి పట్ల కఠినంగా వ్యహరించబడుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ డా.తరుణ్ జోషి స్పష్టం చేశారు. ముఖ్యంగా ఇలాంటి గంజాయి అమ్మకాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. ఈ విధమైన చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడిన వారిపై పీడీ యాక్ట్ క్రింద కేసులు నమోదు చేస్తామని మరోమారు వరంగల్ పోలీస్ కమిషనర్ డా.తరుణ్ జోషి హెచ్చరించారు.

# పెట్టుబడులకు అనువైన రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం-గవర్నర్ ఆర్ఎన్ రవి

చెన్నై, జనవరి 6:: తమిళనాడును దక్షిణాసియాలోనే పారిశ్రామిక పెట్టుబడులకు అనువైన రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని గవర్నర్ ఆర్ఎన్ రవి ప్రకటించారు. చేపాక్ కలైవానర్ అరంగం హాలులో బుధవారం ఉదయం ప్రారంభమైన శాసనసభ సమావేశాల్లో ఆయన ప్రసంగిస్తూ... డీఎంకే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోపే మూడు పారిశ్రామిక పెట్టుబడుల మహానాడులు నిర్వహించి కొత్త పరిశ్రమలు నెలకొల్పేం దుకు శ్రీకారం చుట్టిందన్నారు. లక్షా 74 వేలమందికి పైగా ఉద్యోగావకాశాలు కల్పించేందుకు అనువుగా రూ.56,230 కోట్ల విలువైన పెట్టుబడుల సమీ కరణకు సంబంధించి పలు సంస్థలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చు కుందని ఆయన ప్రశంసించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు డీఎంకే ప్రభుత్వం నడుం బిగించిందని, ఆ మేరకు ఎనిమిదేళ్లలోపు లక్షకోట్ల డాలర్ల ఆదాయ సముపార్జనే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. రాష్ట్రంలో వైద్యరంగంలో సంపూర్ణ అభివృద్ధిని సాధిస్తోందని, ఒరగడం వద్ద 150 ఎకరాల విస్తీర్ణంలో వైద్య పరికరాల ఉత్పత్తి కర్మాగారాన్ని నిర్మిస్తోందన్నారు. రాష్ట్ర చిన్న మధ్యతరహా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో కొత్తగా ఐదు పారి శ్రామికవాడలను ఏర్పాటు చేయనుందన్నారు. ఇక డీఎంకే అధికారంలోకి రాగానే కరోనా వైరస్‌ను కట్టడి చేయడంలో మెరుగైన చర్యలు చేపట్టి అన్ని రాష్ట్రాలకు ఆదర్శ రాష్ట్రంగా నిలిచిందంటూ గవర్నర్ ప్రశంసించారు.

'నీట్' రద్దుకు చర్యలు...గ్రామీణ విద్యార్థులకు నష్టం కలిగించే నీట్ రద్దు చేయాలన్నదే ప్రభుత్వ ఆశయమని, ఆ దిశగానే చర్యలు చేపడుతోందని గవర్నర్ ఆర్ఎన్ రవి పేర్కొన్నారు. వైద్య, ఇంజనీరింగ్ కోర్సులలో ప్లస్-2 పరీక్షల మార్కుల ఆధారంగానే అడ్మిషన్లు కల్పించాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. కార్పొరేషన్, మునిసిపాలిటీలకు త్వరలో ఎన్నికలు నిర్వహించి స్థానిక ఎన్నికల ప్రక్రియను ముగించనున్నదని చెప్పారు. రాష్ట్రంలో ఎప్పటివలెనే ద్విభాషా విద్యా విధానాన్నే కొనసాగించనున్నట్లు తెలిపారు. 'అంతటా తమిళం - అన్నింటా తమిళం' అనే నినాదంతో తమిళభాషాభివృద్ధికి ప్రభుత్వం శాయశక్తులా కృషి చేస్తోందన్నారు. ఆ మేరకు ప్రభుత్వ కార్యక్రమాల్లో తమిళ్‌తాయ్ ప్రార్థనగీతాన్ని ఆలాపించాలంటూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. రూ.500 కోట్లతో సింగార చెన్నై 2.0 పథకాన్ని అమలు చేయనున్నట్లు సభ్యుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. పొరుగు రాష్ట్రాలతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉండాలన్నదే ప్రభుత్వ విధానమని చెప్పారు. ముల్లై పెరియార్ డ్యామ్ నీటిమట్టాన్ని 152 అడుగులకు పెంచేందుకు చర్యలు తీసుకుంటా మని, కర్ణాటకలో కావేరి నదిపై మెకెదాటు వద్ద ఆనకట్ట నిర్మించకుండా అడ్డుకుంటామని ఆయన చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 145 పెరియార్ సమత్తువపురాల్లో మరిన్ని సదుపాయాలు కల్పించి అభివృద్ధి పరచనున్నామని తెలిపారు. ఉదయం పది గంటలకు గవర్నర్ తన ప్రసంగాన్ని ప్రారంభిం చగా 43 నిమిషాలపాటు కొనసాగింది. శాసనసభలో తొలిసారిగా తమిళ్ తాయ్ ప్రార్థనా గీతాన్ని రికార్డుద్వారా వినిపించకుండా సంగీత కళాశాల విద్యార్థినులచేత పాడించారు. గవర్నర్ ఆంగ్ల ప్రసంగం తర్వాత సభాపతి అప్పావు గవర్నర్ దాని తమిళ అనువాదాన్ని సభ్యులకు చదివి వినిపిం చారు.

# అల్ఫోర్స్ ఇ -టెక్నో ముందస్తుగా పల్లె సంక్రాంతి సంబరాలు వేడుకలు




కరీంనగర్ జనవరి 6 (నేటినిజం ప్రతినిధి): కరీంనగర్ పట్టణంలోని కొత్తపల్లి అల్ఫోర్స్ ఇ – టెక్నో స్కూల్లో గురువారం పల్లె సంక్రాంతి సంబరాలను అట్టహాసంగా వేడుకలను అల్ఫోర్స్ సంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి ప్రారంభించారు .ముందుగా వారు వేదిక మీద ఏర్పాటు చేసినటువంటి సరస్వతి మాత విగ్రహానికి మరియు సూర్యభగవానునికి పూజాకార్యాక్రమాలు నిర్వహించి జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో జరుపుకునేటువంటి పండుగలలో సంక్రాంతికి ప్రత్యేకత ఉన్నదని , విభిన్న కళలకు నిలయమని మరియు ఆచారసంప్రదాయాల పరిరక్షణకు ఒక గొప్ప వేదిక అని తెలుపుతూ ప్రతి ఒక్కరు కళల పట్ల ఆసక్తిని ప్రదర్శించి కళల వైభవాన్ని పరిరక్షించాలని కోరారు . నేడు సమాజంలో ఉన్నటువంటి భేధభావాలు మరియు అసమానతలను పండుగల ద్వారా ప్రారదోలాలని తెలుపుతూ సంక్రాంతి పండుగకు ఉన్న విశిష్టత చాలా గొప్పదైనదని తెలుపుతూ ఈ పండుగను నాలుగు రోజులపాటు కుటుంబ సభ్యుల మధ్య ఆకాశమే హద్దుగా అన్నట్టు జరుపుకుంటామని తెలిపారు . రాబోయే భోగి పండుగ ద్వారా మనకు ఉన్న కష్టాలన్నీ తొలగిపోవాలని మరియు పనిచేసే సమయాన ఎదరవుతున్నటువంటి ఆటంకాలను తొలగించేటందుకు భోగి మంటలను వెలిగిస్తామని మరియు ఉత్తమమైనా లక్ష్యాలను సాధిస్తామని చెప్పారు . మకర రాశి ప్రవేశం వలన ప్రకృతిలో వస్తున్న మార్పులకు అనుగుణంగా పూజలను చేస్తూ చేతికివచ్చిన పంటలకు విశేషంగా పూజించి మరియు పల్లె వాతావరణాన్ని పట్టణాలలో కూడా ఉట్టి పడే విధంగా కార్యాక్రమాలను సంక్రాంతి రూపంలో ఆచార సంప్రదాయాలను పాటిస్తూ కార్యాక్రమాలను నిర్వహిస్తామని చెప్పారు . ఈ కార్యక్రమంలో భాగంగా ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి బొమ్మల కొలువు , " రైతే రాజు " , " శబరిమల దర్శనం " , భోగిపల్ల వైభవం , వయినాల సాంప్రదాయం , పిండివంటల తయారి ప్రత్యేక ఆకర్శనగా నిలచాయి . విద్యార్థులు ప్రదర్శించిన సంక్రాంతి వచ్చిందే తుమ్మెద ఓరిరాజు , పోదామ మన పల్లెకు సూద్దామ మన సంక్రాంతి పటం పటం వచ్చిందే గాలి పటం నృత్యాలు చాలా అలరించాయి . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు .

# ప్రజల పక్షాన ఎల్లప్పుడూ అండగా కాంగ్రెస్ పార్టీ

## -కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్చార్జి గడుగు గంగాధర్ , ఆది శ్రీనివాస్



రాజన్న సిరిసిల్ల, జనవరి 6(నేటినిజం ప్రతినిధి): బడుగు బలహీన వర్గాల సంబంధించిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ప్రజల పక్షాన ఉంటుందని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జులు గడుగు గంగాధర్,ఆది శ్రీనివాస్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నాగుల సత్యనారాయణ గౌడ్ అన్నారు. గురువారం వేములవాడ పట్టణం ఆది శ్రీనన్న నివాసంలో కాంగ్రెస్ పార్టీ ఎన్రోలర్స్ సమావేశంజరిగిందిఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ నేత ఆది శ్రీనివాస్ అసెంబ్లీ ఎన్రోలర్ ఇంచార్జ్ గడుగు గంగాధర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నాగుల సత్యనారాయణ గౌడ్ పాల్గొన్నారువారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకోవాలని వారన్నారు కేంద్ర రాష్ట్రప్రభుత్వాలుఅవలంబిస్తున్న విధానాలను ఎండగట్టాలని వారన్నారు సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి రెండు లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కాంగ్రెస్ పార్టీ కల్పించిందని వారన్నారు పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బలపడిందని రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ నాగ0 కుమార్, పట్టణ, మండల, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, వకులాభరణం శ్రీనివాస్ షేక్ ఫెరోజ్ పాష, నాయకులు చిలుక రమేష్ చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ నాగుల విష్ణు ప్రసాద్, కనికరపు రాకేష్, నాగుల రాము గౌడ్ తోట లోహరి, గొట్టె రుక్మిని, పండుగ ప్రదీప్, కదిరి రాజ్ కుమార్, ప్రభాకర్ రెడ్డి, సూగురి లక్ష్మి, చిలివేరి శ్రీనివాస్, మే0డే రాజు, వస్తాది కృష్ణ, మస్తాన్ తదితరులు ఉన్నారు.

# వినియోగదారులందరికీ ఫైబర్ బ్రాడ్‌బ్యాండ్

హైదరాబాద్, జనవరి 6:దేశంలో అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న బ్రాడ్‌బ్యాండ్ నేటవర్క్‌లలో ఒకటైన ఎక్సైటెల్ తమ అమ్మకాల తర్వాత సేవలు మరియు కస్టమర్ సర్వీస్ నిబద్ధతను బలోపేతం చేసేందుకు తమ కొత్త మరియు ఇండస్ట్రీ ఫస్ట్, సర్వీస్ లెవల్ అగ్రిమెంట్ ని ప్రకటించింది. కొత్త నిబంధనల ప్రకారం, ఎక్సైటెల్ ఫైబర్ బ్రాడ్‌బ్యాండ్ వినియోగదారులందరూ కనెక్టివిటీ లేకుండా పూర్తయిన ప్రతి 4 గంటలకు, ఒకరోజు ఉచిత ఇంటర్నెట్ పొందుతారు.

4-గంటల సేవా స్థాయి ఒప్పంద వాగ్దాన ప్రకారము ఎక్సైటెల్ ఫైబర్ సబ్‌స్క్రైబర్లకు సేవలో అంతరాయం ఏర్పడితే, ఏ రకమైన సమస్యను అయినా నాలుగు గంటలలోపు పరిష్కరిస్తామని సంస్థ హామీ ఇస్తున్నది. ఒకవేళ ఏదైనా సందర్భంలో అలా చేయలేకపోతే, ఆ కస్టమర్కు అదనంగా ఒక రోజు సేవను ఉచితంగా అందిస్తారు. అంటే ప్రతి 4 గంటల సర్వీస్ అంతరాయానికి ఒక రోజు ఉచితం. ఈ రకమైన సేవా స్థాయి ఒప్పందాన్ని ఇప్పటివరకు దేశంలోని ఏ బ్రాడ్‌బ్యాండ్ సంస్థ ఎప్పుడూ అందించలేదు మరియు ఇది సబ్‌స్క్రైబర్లకు ఇబ్బంది లేని, స్థిరమైన బ్రాడ్‌బ్యాండ్ సేవను అందించడానికి ఎక్సైటెల్ నిబద్ధతను సూచిస్తుంది.

కొత్త సేవా స్థాయి ఒప్పందాన్ని గూర్చి ఎక్సైటెల్ బ్రాడ్‌బ్యాండ్ సహ-వ్యవస్థాపకుడు మరియు సిఈవో వివేక్ రైనా మాట్లాడుతూ, "మా సబ్‌స్క్రైబర్ బేస్‌లో ఇప్పుడు 650000 బలంగా ఉన్న ఎక్సైటెల్ కుటుంబంతో మేము విపరీతమైన వృద్ధిని చూశాము. అపరిమిత మరియు సరసమైన సూపర్‌ఫాస్ట్ ఫైబర్ బ్రాడ్‌బ్యాండ్ గురించి మా వాగ్దానం దేశంలోని యువతలో ఆదరణను పొందింది. వేగం మరియు కనెక్టివిటీ పరంగా గొప్ప ఆఫర్‌ను కలిగి ఉండటం మంచిదని నేను నమ్ముతున్నాను, అయితే సబ్‌స్క్రైబర్‌ను ఆన్‌బోర్డ్ చేసిన తర్వాత, మేము అత్యుత్తమ అనుభవం మరియు సేవను అందించడం పట్ల మక్కువ చూపుతాము".

# కరోనా బారిన కేంద్రమంత్రి నిత్యానంద రాయ్

న్యూఢిల్లీ, జనవరి 6: కేంద్రమంత్రి నిత్యానంద రాయ్ కరోనా బారినపడ్డారు. 56 ఏళ్ల రాయ్ బీహార్ నుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. హోంమంత్రిత్వ శాఖ వ్యవహారాల సహాయ మంత్రిగా ఉన్నారు. తనకు కరోనా సోకిన విషయాన్ని మంత్రి ట్విట్టర్ ద్వారా తెలియజేశారు.

తనకు వైరస్ సంక్రమించిందని, నిర్ధారణ కాగానే సెల్ఫ్ ఐసోలేషన్‌లోకి వెళ్లినట్టు చెప్పారు. తనను కలిసిన అందరూ తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు. కాగా, బుధవారం మంత్రి సెంట్రల్ ఆర్మ్‌డ్ రిజర్వు పోలీస్ ఫోర్స్ సిబ్బందికి ఆయుష్మాన్ హెల్త్ కార్డులు పంపిణీ చేశారు.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas.
**RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.